

# భారత్ ప్రతినిధి

తెలుగు దిన పత్రిక








సంపుటి: 3 సంచిక: 311 పేజీలు: 8 సంపాదకులు: రోళ్ళ రఘునాథ్ రెడ్డి ప్రచురణ: గుంటూరు గురువారం, 03 సెప్టెంబర్ 2026 వెల: 2 రూ/- RNI No: APTEL/2023/88990

VOLUME: 3 ISSUE: 311 PAGES: 8 EDITOR: ROLLA RAGHUNATH REDDY PUBLISHED: GUNTUR THURSDAY, 03 SEPTEMBER 2026 PRICE: 2 Rs/- BHARATH PRATHINIDHI


# ఘనంగా వైఎస్సార్ 17వ వర్ధంతి



### ఇడుపులపాయలో తండ్రి సమాధి వద్ద అంజలి ఘటించిన వైఎస్ జగన్

### కార్యక్రమంలో పాల్గొన్న వైఎస్ విజయమ్మ, భారతి, కుటుంబ సభ్యులు

### వైఎస్సార్‌ను స్మరించుకుంటూ ప్రత్యేక ప్రార్థనలు

**అమరావతి/కడప, 02 సెప్టెంబర్ 2026, భారత్ ప్రతినిధి న్యూస్ :** దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి 17వ వర్ధంతి సందర్భంగా ఆయన కుటుంబ సభ్యులు నివాళులర్పించారు. ఇడుపులపాయలోని వైఎస్సార్ ఘాట్ వద్ద ఆయన తనయుడు, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి అంజలి ఘటించారు. తన తల్లి వైఎస్ విజయమ్మ, భార్య భారతి, ఇతర కుటుంబ సభ్యులతో కలిసి ఆయన ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వైఎస్సార్ సమాధిని పుష్పగుచ్ఛాలతో అలంకరించి, కుటుంబ సభ్యులు నివాళులర్పించారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి చెందిన పలువురు ముఖ్య నాయకులు, కార్యకర్తలు, అభిమానులు కూడా ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. మహానేతను స్మరించుకుంటూ వారు అంజలి ఘటించారు. 2004 నుంచి 2009 వరకు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా పనిచేసిన వైఎస్ రాజశేఖరరెడ్డి, 2009 సెప్టెంబర్ 2న 'రచ్చబండ' కార్యక్రమానికి వెళ్తూ నల్లమల అటవీ ప్రాంతంలో జరిగిన హెలికాప్టర్ ప్రమాదంలో దుర్మరణం పాలయ్యారు. ఆయన ప్రవేశపెట్టిన ఆరోగ్య శ్రీ, ఫీజు రీయింబర్స్‌మెంట్, రైతులకు ఉచిత విద్యుత్ వంటి పథకాలతో ప్రజల గుండెల్లో చెరగని ముద్ర వేసుకున్నారు. ఆయన మరణించి 17 ఏళ్లు గడుస్తున్నా, ప్రజలు ఆయన్ను నేటికీ స్మరించుకుంటూనే ఉన్నారు.



-2లో

## కష్టాలను తీర్చడానికే నిరంతరం కృషి చేశాం

రాష్ట్రంలో తీవ్ర ఆర్థిక సంక్షోభం ఉన్న అభివృద్ధి వైపుకు

అప్పుల భారం ఉన్నప్పటికీ ముందుకు వెళుతున్నాం

వెయ్యి రోజుల పాలన మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి


-2లో

## అంతుచిక్కని ప్రకృతి విలయం

1127కి చేరిన వరద మృతుల సంఖ్య

4858 మంది కోసం ఇంకా గాలింపు

డీఎన్ఏ టెస్టుల ద్వారా శవాల గుర్తింపు

## ఖర్గేకు పుష్పగుచ్ఛమిస్తున్న సీఎం రేవంత్‌రెడ్డి



వివాదానికి కేంద్రబిందువుగా ఉన్న మంత్రి కొండా సురేఖ కూడా స్వల్ప సమయం ఏఐసీసీ అధ్యక్షుడు ఖర్గేని కలిసి తన అభిప్రాయాన్ని పంచుకున్నారు. అనంతరం నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి కాంగ్రెస్ తెలంగాణ వ్యవహారాల ఇన్‌ఛార్జి మీనాక్షి నటరాజన్‌తో సమావేశమయ్యారు. ఆ తర్వాత కొండా సురేఖ కూడా మీనాక్షితో సమావేశమై తన వాదన వినిపించారు. పార్టీలో తనకు వ్యతిరేకంగా కుట్ర జరుగుతోందని పేర్కొంటూ నివేదికను సమర్పించారు. ఇంకోవైపు ఉపముఖ్యమంత్రి మల్లుభట్టి విక్రమార్క ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేతో సమావేశమై వర్తమాన అంశాలపై చర్చించారు.

## డీఆర్‌డీఎల్‌కు ఉచితంగా భూమి కేటాయించాలి..

**ఢిల్లీ:** ఢిల్లీ పర్యటనలో ఉన్న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి.. కేంద్ర రక్షణమంత్రి రాజ్‌నాథ్‌సింగ్‌తో సమావేశమయ్యారు. ఇన్వెస్ట్ తెలంగాణ గ్లోబల్ సమ్మిట్-2026కు రక్షణమంత్రిని ఆహ్వానించారు. గ్లోబల్ సమ్మిట్ రక్షణ ఎక్స్‌పోలో భాగస్వాములు కావాలని విజ్ఞప్తి చేశారు. దేవరకద్ర డీఆర్‌డీఎల్ ప్రాజెక్టుకు ఉచితంగా భూమి కేటాయించాలని సీఎం కోరారు. ఆదిలాబాద్ విమానాశ్రయానికి సంబంధించి రాజ్‌నాథ్‌తో చర్చించిన సీఎం.. ఇప్పటికే 750 ఎకరాలు భూసేకరణ చేపట్టినట్టు తెలిపారు. మరో 750 ఎకరాలు సేకరించేందుకు సిద్ధంగా ఉన్నట్టు చెప్పారు. మంత్రి వివేక్, ఎంపీలు మల్లు రవి, బలరామ్ నాయక్, అనిల్ యాదవ్ తదితరులు సీఎం వెంట ఉన్నారు.






# కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని రంగాల్లో విఫలం

ఎటు చూసినా విధ్వంసం, వికృతం

జలద్రోహం చేస్తున్న జలగల పాలన

అతిపెద్ద మోసం కాంగ్రెస్ మేనిఫెస్టో

భూములు నిషేధిత జాబితాలో పెట్టి 30శాతం కమీషన్లు

వెయ్యిరోజుల్లో 4.50లక్షల కోట్ల అప్పులు

రుణమాఫీ, పెన్షన్లు, ఉద్యోగాలు అన్నీ మోసపూరిత హామీలే

కాంగ్రెస్ ప్రభుత్వం వెయ్యిరోజుల పాలనపై బిఆర్ఎస్ ఛార్జిషీట్

సిఎం రేవంత్ పాలనపై నిప్పులు కక్కిన కెటిఆర్

> తెలంగాణను దేశానికే అన్నపూర్ణగా కేసీఆర్ మారిస్తే.. కాంగ్రెస్ నాశనం చేసింది. రాష్ట్రంలో దరిద్రం దండయాత్ర మొదలుపెట్టి వెయ్యి రోజులు అయింది. రాష్ట్ర సంపదను కొల్లగొట్టే విషయంలో సీఎం, మంత్రులు కొట్టుకుంటున్నారు. కాంగ్రెస్ పాలనలో ఢిల్లీకి మూటలు.. పదవుల కోసం కీచులాటలు తప్ప ఏం లేదు.

హైదరాబాద్::కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని రంగాల్లో విఫలమైందని భారత రాష్ట్ర సమితి కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం వెయ్యి రోజుల పాలనపై బీఆర్ఎస్ ఛార్జ్‌షీట్ విడుదల చేసింది. బుధవారం రాష్ట్రంలో సీఎం రేవంత్ రెడ్డి 1000 రోజుల దగా పాలనపై హరీశ్ రావుతో కలిసి తెలంగాణ భవన్‌లో ఛార్జిషీట్ విడుదల చేశారు. ఈ సందర్భంగా తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో కేటీఆర్ మాట్లాడారు. కాంగ్రెస్ పాలనలో ఎటు చూసినా విధ్వంసం, వికృతం. కాంగ్రెస్ వెయ్యి రోజుల పాలన కాదు.. ఇది పీడన. జలద్రోహం చేస్తున్న జలగల పాలన. ఈ శతాబ్దపు అతిపెద్ద మోసం కాంగ్రెస్ మేనిఫెస్టో. పేదల భూములు నిషేధిత జాబితాలో పెట్టి 30శాతం కమీషన్లు తీసుకుంటున్నారు. అభివృద్ధి పనులు చేయకున్నా. రాష్ట్ర ప్రభుత్వం 4.50లక్షల కోట్ల అప్పులు చేసింది. కాంగ్రెస్ అసమర్థత ప్రొ మ్యాక్స్, అవినీతి అల్ట్రామ్యాక్స్, అరాచకం ఐమ్యాక్స్ అంటూ విమర్శలు గుప్పించారు. కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రాన్ని కుక్కలు చింపిన విస్తరిలా తయారుచేసింది. రూ.50వేల కోట్లు రుణమాఫీ చేస్తామని.. రూ.20వేల కోట్లు చేశారు. రుణమాఫీ చేస్తామని.. సీఎం రేవంత్‌రెడ్డి దేవుళ్ల మీద ఒట్టుపెట్టారు. మాఫీ చేయకుండానే.. 70శాతం మంది రైతులకు కుచ్చుటోపీ పెట్టారు. తెలంగాణను దేశానికే అన్నపూర్ణగా కేసీఆర్ మారిస్తే.. కాంగ్రెస్ నాశనం చేసింది. రాష్ట్రంలో దరిద్రం దండయాత్ర మొదలుపెట్టి వెయ్యి రోజులు అయింది. రాష్ట్ర సంపదను కొల్లగొట్టే విషయంలో సీఎం, మంత్రులు కొట్టుకుంటున్నారు. కాంగ్రెస్ పాలనలో ఢిల్లీకి మూటలు.. పదవుల కోసం కీచులాటలు -2వ పేజీలో



## అధికారంలోకి వస్తే నిజాం వ్యతిరేక పోరుని పాఠ్యపుస్తకాల్లో చేరుస్తాం

పరకాల: రాష్ట్రంలో భాజపా అధికారంలోకి వస్తే నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా సాగిన పోరాట చరిత్రను పాఠ్యపుస్తకాల్లో చేరుస్తామని ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.రామచందర్‌రావు అన్నారు. అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని బుధవారం హనుమకొండ జిల్లా పరకాలలో పర్యటించిన ఆయన తొలుత అక్కడి సాయిబాబా ఆలయం నుంచి ర్యాలీగా అమరవీరుల (చాపలబండ ప్రదేశం) మైదానానికి చేరుకున్నారు. అమరుల శిలాఫలకానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం మాట్లాడుతూ... తెలంగాణ విమోచన దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహించడంలో భారాస, కాంగ్రెస్ ప్రభుత్వాలు విఫలమయ్యాయని.. ఆ రెండు పార్టీలు మజ్లిస్‌కు భయపడి విమోచన దినోత్సవాన్ని విస్మరించాయని ఆరోపించారు.



# పశ్చిమాసియాలో మళ్లీ ఉద్రిక్తతలు

మరింత ముదురుతున్న యుద్ధ వాతావరణం

అమెరికా, ఇరాన్‌ల మధ్య పరస్పర దాడులు

పెళ్లి వేడుకపై అమెరికా క్షిపణి దాడి

ఐదుగురు మృతి, 50 మందికి గాయాలు

ప్రతీకార దాడులకు దిగిన ఇరాన్ సైన్యం

ప్రతీకారం తీర్చుకుంటాం..

అమెరికాకు ఇరాన్ స్ట్రాంగ్ వార్నింగ్!

ఈ దాడులు ఎందుకు చేశామా? అని చింతించేలా చేస్తామని హెచ్చరించారు. అయితే, హోర్ముజ్‌లో కమర్షియల్ నౌకలపై ఇరాన్ దాడి చేసే ప్రయత్నం చేయడంతోనే తాము దాడులు చేయాల్సి వచ్చిందని యూఎస్ సెంట్రల్ కమాండ్ తెలిపింది. మంగళవారం అర్ధరాత్రి నుంచి బుధవారం తెల్లవారుజాము వరకూ దాడులు కొనసాగాయని పేర్కొంది. ఇక తమ భూభాగం వైపు వస్తున్న 13 బాలిస్టిక్ మిస్సైల్స్‌ను మార్గమధ్యంలోనే ధ్వంసం చేశామని జోర్డాన్ మిలిటరీ పేర్కొంది.

-2లో



## వైఎస్ వర్ధంతి సందర్భంగా నివాళులు

### తండ్రితో అనుబంధం తలచుకుంటూ జగన్ భావోద్వేగ పోస్ట్

అమరావతి: డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి 17వ వర్ధంతి సందర్భంగా.. తెలుగు రాష్ట్రాల్లో ఆయన అభిమానులు, పలువురు నేతలు ఆయన్ని స్మరించుకున్నారు. వైఎస్సార్‌సీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సోషల్ మీడియా వేదికగా ఓ భావోద్వేగ సందేశాన్ని పోస్టు చేశారు. 'మిస్ యూ ఆల్వేస్, డాడ్! యూ విల్ ఫరెవర్ బీ మై ఇన్‌స్పిరేషన్' అంటూ తండ్రిని తలచుకున్నారు.వైఎస్సార్ తనకు ఎప్పటికీ స్ఫూర్తిగా నిలుస్తారని జగన్ పేర్కొన్నారు. తండ్రితో తనకున్న అనుబంధాన్ని గుర్తుచేసుకుంటూ.. ఆయన జ్ఞాపకాలను స్మరించారు. అంతకు ముందు.. వైఎస్సార్ వర్ధంతి సందర్భంగా ఇడుపులపాయలోని వైఎస్సార్ ఘాట్ వద్ద వైఎస్ జగన్ కుటుంబ సభ్యులతో, పార్టీ కేడర్‌తో కలిసి నివాళు లర్పించిన విషయం తెలిసిందే.

# కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలపై బీఆర్ఎస్ పార్టీ భారీ నిరసన

**చింతపల్లి,సెప్టెంబర్ 02,మన సాక్షి:**



కాంగ్రెస్ ప్రభుత్వం 1000 రోజుల పాలనలో ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని అందుకు నిరసిస్తూ బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో బుధవారం దేవరకొండ పట్టణంలో భారీ ర్యాలీ నిర్వహించారు. బీఆర్ఎస్ శ్రేణులు పెద్ద ఎత్తున తరలిరావడంతో దేవరకొండ పట్టణం గులాబీమయంగా మారింది. ర్యాలీతో పట్టణం దద్దరిల్లింది.దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ భారీ ర్యాలీలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, మాజీ ప్రజాప్రతినిధులు, మహిళా కార్యకర్తలు, యువజన నాయకులు, పార్టీ శ్రేణులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాల నుంచి ప్రారంభమైన ర్యాలీ పట్టణంలోని ప్రధాన వీధుల మీదుగా కొనసాగి బస్టాండ్ వద్దకు చేరుకుంది. నాయకులు, కార్యకర్తలు ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడుతూ నినాదాలు చేశారు. బీఆర్ఎస్ జెండాలు, గులాబీ కండువాలతో భారీగా తరలివచ్చిన కార్యకర్తలతో దేవరకొండలో పండుగ వాతావరణం నెలకొంది.కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన ఆరు గ్యారెంటీలు, 420 హామీలను అమలు చేయకుండా ప్రజలను మోసం చేసిందని దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కేతావత్ బీల్యా నాయక్ నేనావత్ కిషన్ నాయక్ ఆరోపించారు.కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు కంకణాల వెంకట్ రెడ్డి,నేనావత్ కిషన్ నాయక్, వద్యా రమేష్ నాయక్,అన్ని మండలాల అధ్యక్షులు, సర్పంచ్ లు, ఎంపిటిసి లు,కౌన్సిలర్లు, మాజీ, ప్రస్తుత ప్రజాప్రతినిధులు బిఆర్ఎస్ కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ సంక్షేమ పాలన పై బిఆర్ఎస్ నిరసన హాస్యాస్పదం

**సూర్యాపేటఓసెప్టెంబర్ 02,మన సాక్షి:**



తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం నిరుపేదలు, రైతులతో పాటు అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ పాలన అందిస్తూ అభివృద్ధి పథంలో ముందుకు సాగుతుందని అలాంటి పాలనపై బిఆర్ఎస్ నిరసనలు వ్యక్తం చేయడం హాస్యాస్పదంగా ఉందని సూర్యాపేట వ్యవసాయ మార్కెట్ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి అన్నారు. సూర్యాపేట లోని వారి నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ వెయ్యి రోజుల్లో కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాల గురించి వెల్లడించారు. తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, నీటి పారుదల పౌర సరఫరా శాఖ మంత్రి వర్యులు మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి అద్భుతంగా మంత్రి వర్గాన్ని ఏర్పాటు చేసుకొని సంక్షేమ పాలన సాగిస్తున్నారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వాన్ని పడగొట్టాలని దిగిపోవాలని నిరసనలు చేయడం దేనికన్నారు. 25 లక్షల పైగా రైతు కుటుంబాలకు రెండు లక్షల వరకు రుణ మాఫీ కల్పించినందుకు, ఉచిత విద్యుత్తు రైతు సంక్షేమానికి 1. 72 లక్షల కోట్లు ఖర్చు చేసినందుకు ప్రజా ప్రభుత్వం దిగిపోవాలా అని ప్రశ్నించారు. మహాలక్ష్మి పథకం ద్వారా రూ 12167 కోట్ల బస్సు చార్జీలు ఆదా కల్పించామని, గృహ జ్యోతి పథకం కింద 53 లక్షల పైగా కుటుంబాలకు 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ అందించామని, 43 లక్షల కుటుంబాలకు 500 కే గ్యాస్ సిలిండర్లు ఇచ్చామని, మహిళా సంఘాలకు 60, 487 కోట్ల బ్యాంకు లింకేజీ రుణాలు ఇచ్చి 1900ల కోట్ల వడ్డీ రాయితీ కల్పించామన్నారు.ఈ విలేకరుల సమావేశంలో కౌన్సిలర్ బైరు శైలెండర్, మాజీ సర్పంచ్ రామాసాని రమేష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు శేనగాని రాంబాబు గౌడ్, కుందమల్ల శేఖర్,పందిరి మల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు

**రామసముద్రం,సెప్టెంబర్ 02,మన సాక్షి:**



అన్నమయ్య జిల్లా ఆర్. నడింపల్లె గ్రామంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, జనసేన పార్టీ అధినేత కొణిదెల పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలను జనసేన నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పవన్ కళ్యాణ్ చిత్రపటానికి పూలమాలలు వేసి కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం అభిమానులు, కార్యకర్తలు పరస్పరం మిఠాయిలు పంచుకున్నారు. పవన్ కళ్యాణ్ రాష్ట్ర అభివృద్ధికి, ప్రజా సంక్షేమానికి మరింతగా సేవలందించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బి. సురేష్ రాజేంద్ర, జి. లక్ష్మి పతి, ఈశ్వర్ వి. ఈశ్వర్ శివకుమార్, శంకర్ వినోద్,వేణు, జి.రమేష్, నాగేష్ ఆర్ నడింపల్లే జనసేన నాయకులు, పవన్ కళ్యాణ్ అభిమానులు కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# బైకు అదుపుతప్పి విద్యార్థి మృతి

**తుంగతుర్తి మన సాక్షి సెప్టెంబర్ 2..**



తుంగతుర్తి మండల పరిధిలోని దేవుని గుట్ట తండా మాజీ ఎంపీపీ గూగు లోతు. స్వాతి తేజ కుమారుడు హనుమకొండలో బీటెక్ థర్డ్ ఇయర్ చదువుతూ ఉన్నాడు. హాస్టల్ నుండి కాలేజీకి వచ్చే క్రమంలో బైక్ అదుపుతప్పి డివైడర్ కు తగలడంతో తలకు బలమైన గాయాలై మృతి చెందినట్లుగా వారి స్నేహితులు తెలిపారు. తల్లిదండ్రులు ఎన్నో ఆశలతో అతనిని బాగా చదివిస్తున్న క్రమంలో ఇంతలోనే కుమారుడు భరత్ ఆక్సిడెంట్ లో చనిపోవడంతో వారి కుటుంబ సభ్యులు దుక్క సాగరంలో మునిగారు.

# రేషన్ బియ్యం పంపిణీ గడువు పొడిగింపు మరో 5 రోజుల పాటు పొడిగిస్తూ నిర్ణయం

హైదరాబాద్: తెలంగాణలో రేషన్ కార్డుదారులకు రాష్ట్ర ప్రభుత్వం శుభవార్త చెప్పింది.ప్రజా పంపిణీ వ్యవస్థ (పీడీఎస్) ద్వారా అందిస్తున్న మూడు నెలల రేషన్ బియ్యం పంపిణీ గడువును మరో ఐదు రోజుల పాటుపొడిగించింది. దీంతో ఇప్పటివరకు ఆగస్టు, సెప్టెంబర్, అక్టోబర్ నెలలకు సంబంధించిన బియ్యం కోటాను తీసుకోలేకపోయిన అర్హులైన లబ్ధిదారులకు మరికొంత సమయం లభించింది. తాజా నిర్ణయం ప్రకారం సెప్టెంబర్ 5వ తేదీ సాయంత్రం వరకు రేషన్ దుకాణాల్లో బియ్యం పంపిణీ కొనసాగనుంది. వర్షాభావ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని తెలంగాణ ప్రభుత్వం ఆగస్టు, సెప్టెంబర్, అక్టోబర్ నెలలకు సంబంధించిన రేషన్ బియ్యం కోటాను ఒకేసారి పంపిణీ చేయాలని నిర్ణయించింది. ఈ ప్రక్రియ ఆగస్ట్ 1వ తేదీన ప్రారంభమైంది. తొలుత ఆగస్ట్ 31వ తేదీ వరకు మాత్రమే బియ్యం పంపిణీ చేయాలని అధికారులు షెడ్యూల్ రూపొందించారు. ఒకేసారి 3 నెలల కోటా పంపిణీ చేయడంతో రాష్ట్రవ్యాప్తంగా రేషన్ దుకాణాల వద్ద లబ్ధిదారుల రద్దీ పెరిగింది. దీంతో కొందరు కార్డుదారులు తమకు కేటాయించిన కోటాను నిర్ణీత సమయంలో తీసుకోలేకపోయారు. మరోవైపు.. రాఖీ పౌర్ణమి సందర్భంగా పలువురు ప్రజలు తమ సొంతూళ్లకు వెళ్లారు. దీంతో రేషన్ దుకాణాలకు వెళ్లి బియ్యం తీసుకునే అవకాశం చాలామందికి లేకుండా పోయింది. చివరి రోజుల్లో రేషన్ షాపుల వద్ద రద్దీ కూడా పెరగడంతో పంపిణీ ప్రక్రియ పూర్తిస్థాయిలో జరగలేదు. ఈ పరిస్థితులను పరిగణనలోకి తీసుకున్న పౌరసరఫరాల శాఖ.. అర్హులైన ఏ ఒక్క లబ్ధిదారుడు కూడా మూడు నెలల బియ్యం కోటాను కోల్పోకూడదనే ఉద్దేశంతో గడువును పొడిగించింది. తాజాగా పౌర సరఫరాల శాఖ తీసుకున్న నిర్ణయం ప్రకారం సెప్టెంబర్ 5వ తేదీ సాయంత్రం వరకు రేషన్ దుకాణాల్లో 3 నెలల బియ్యం కోటాను తీసుకునే అవకాశం ఉంటుంది. ఇప్పటివరకు రేషన్ సరుకులు తీసుకోని అర్హులైన కార్డుదారులు ఈ అదనపు గడువును సద్వినియోగం చేసుకోవాలని అధికారులు సూచిస్తున్నారు. గడువు ముగిసిన తర్వాత బియ్యం పంపిణీపై మరింత అవకాశం ఉండకపోవచ్చని అధికారులు స్పష్టం చేస్తున్నారు.

# కష్టాలను తీర్చడానికే నిరంతరం కృషి చేశాం



హైదరాబాద్,: తెలంగాణలోని కాంగ్రెస్ ప్రభుత్వం వెయ్యి రోజుల పాలనను పూర్తి చేసుకుంది. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ... తమ ప్రజా పాలనలో సామాన్యుల కష్టాలను తీర్చడానికే నిరంతరం కృషి చేశామని అన్నారు. రాష్ట్రంలో తీవ్ర ఆర్థిక సంక్షోభం, గత ప్రభుత్వ అప్పుల భారం ఉన్నప్పటికీ, ఏ ఒక్క సంక్షేమ పథకాన్ని ఆపకుండా ప్రజల అవసరాలకు అనుగుణంగా పాలన కొనసాగిస్తున్నామని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ నేతలపై మంత్రి పొంగులేటి తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. గతంలో కేసీఆర్ 'వరి వేస్తే ఉరే' అన్నారని, కానీ తమ ప్రభుత్వం రాగానే వరి సాగుకు మద్దతుగా రూ.500 బోనస్ అందిస్తూ, వరి ఉత్పత్తిలో తెలంగాణను దేశంలోనే ప్రథమ స్థానంలో నిలిపామని గుర్తుచేశారు. రైతు సంక్షేమానికై ఇప్పటికే రూ.1.76 లక్షల కోట్లు ఖర్చు చేశామని తెలిపారు. బీఆర్ఎస్ హయాంలో గ్రూప్-1 ప్రశ్నాపత్రాలను అమ్ముకున్నారని ఆరోపించారు. గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన రూ.8.21 లక్షల కోట్లకు పైగా అప్పులు, నిలిచిపోయిన బకాయిలు, సర్పంచ్‌ల బకాయిలతో పాటు కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ నిధులను కూడా తమ ప్రభుత్వమే చెల్లిస్తోందని పేర్కొన్నారు. కేసీఆర్ పదేళ్ల పాలనలో పేదలకు రేషన్ కార్డులు కూడా ఇవ్వలేదని, కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన రెండేళ్లలోనే కొత్తగా 15 లక్షల రేషన్ కార్డులు మంజూరు చేసిందని తెలిపారు. అతి త్వరలోనే మరో 3 లక్షల మందికి కొత్తగా వితంతు, వృద్ధాప్య పింఛన్లు అందజేయబోతున్నామని ప్రకటించారు. కేటీఆర్ హద్దులు మీరి, కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీని ఉద్దేశించి సంస్కారహీనంగా మాట్లాడితే ప్రజలు ఎట్టి పరిస్థితుల్లోనూ క్షమించరని హెచ్చరించారు. బీఆర్ఎస్ నేతలు ధరణి పేరుతో కొల్లగొట్టిన భూములు, ఆస్తులపై విచారణ జరుగుతోందని, 22ఏ భూములపై అసెంబ్లీలో చర్చకు రావాలని సవాల్ విసిరారు. నిజమైన ప్రతిపక్ష హోదాకు కేసీఆర్ పూర్తిగా అనర్హుడని విమర్శించారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని రంగాల్లో విఫలం




తప్ప ఏం లేదు. రైతుబంధు బంద్ అయ్యింది.. రాహుల్ బంధు మొదలైంది. గోదావరి, కృష్ణా జలాల వాటాల్లో తెలంగాణకు అన్యాయం జరిగితే మిమ్మల్ని వదిలిపెట్టం. కాళేశ్వరం మీద కక్షకట్టి.. రైతులను శిక్షిస్తున్నారు. మిస్ వరల్డ్ పోటీలు, మెస్సీ కోసం నిధులు భారీగా ఖర్చు చేస్తారు. కానీ, రైతులకు నీళ్ల ఇచ్చేందుకు మాత్రం డబ్బులు ఖర్చు పెట్టరు. కాంగ్రెస్ వచ్చిన ఏడాదిలోనే 2లక్షల ఉద్యోగాలు ఇస్తామని హామీ ఇచ్చారు. జాబ్ క్యాలెండర్ పేరిట.. జాబ్‌లెస్ క్యాలెండర్ ఇచ్చారు. దిల్లీలో రాహుల్ జెన్ జీని వెంటపెట్టుకొని.. ప్రజాస్వామ్యమని కొటేషన్లు చెబుతున్నారు. తెలంగాణలో మాత్రం నిరుద్యోగులపై దాడులు జరుగుతున్నాయని విమర్శించారు. మాజీ మంత్రులు హరీశ్‌రావు, సబితా ఇంద్రారెడ్డి, తలసాని శ్రీనివాస్ యాదవ్‌తో పాటు పలువురు సీనియర్ నేతలు సమావేశంలో పాల్గొన్నారు. ఎంగిలి విస్తరాకుల దగ్గర కుక్కలు కొట్టుకున్నట్లు.. రాష్ట్ర సంపాదన కోసం మంత్రులు, ముఖ్యమంత్రి తన్నుకున్నారు. ప్రజా పాలన కాదు వెయ్యి రోజుల శని పాలన అన్నారు. వెయ్యి రోజులుగా ప్రజలకు నరకం చూపిస్తున్నారు. ఆర్థిక, సామాజిక విధ్వంసం తప్ప చేసింది ఏమీ లేదన్నారు. ఈ శతాబ్దం అతి పెద్ద మోసం కాగ్రెంస్ మోనిఫెస్టో అని విమర్వచించరు. జల ద్రోహం చేస్తున్న జలగల పాలన అని ఆగ్రహం వ్యక్తం చేశారు. చంద్రబాబుకు చంచాగిరి చేస్తూ గురువుగారికి దక్షిణగా కృష్ణా, గోదావరి నీళ్లు ఇస్తున్నాడు. అందాల పోటీలకు పెట్టిన ఖర్చులో పదో వంతు ఖర్చు చేస్తే కాఫర్ డ్యాం కట్టి నీళ్ల ఇయ్యొచ్చని ఇంజిర్లు చెప్పారు. వారికి బెల్టు ట్రీట్‌మెంట్ ఉంటుందని భయపెట్టారన్నారు. ఎస్-ఎల్‌బీసీ కుప్పకూల్చినా, చెక్కు డ్యాంలు కూలినా బీజేపీ, ఎన్‌డీఎస్ఏ నోరు తెరువదు. జీఆర్ఎంబీలో తెలంగాణ ప్రాజెక్టులు రద్దు చేయాలని ఎజెండా పెడితే పారిపోతున్నారని పేర్కొన్నారు. చంద్రబాబు మోచేయి నీళ్ల తాగే అధికారి ఆదిత్య నాద్ దాస్ ను సలహాదారుగా పెడితే తెలంగాణకు నీళ్ల ఎలా వస్తాయని ప్రశ్నించారు. రాష్ట్రంలో రేవంత్ రెడ్డి, మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి భూములను కొల్లగొడుతున్నారు. రూ.50 వేల కోట్లతో రుణమాఫీ చేస్తామని రూ.20 కోట్లతో ముగించారని మండిపడ్డారు. నీళ్ల అడిగితే కోసి రక్తం చల్లమన్నారు. యూరియా అడిగిన రైతులపై లాఠీ చార్జి చేశారు. కాళేశ్వరంపై కక్ష రైతన్నకు శిక్ష, మోటర్లుకు మిాటర్లు పెట్టారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రైతుబంధు బందు అయింది. రాహుల్ బంధ్ చాలయిందని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక నాలుగున్నర కోట్ల అప్పు చేశారు. రియల్ ఎస్టేట్ కుప్ప కూలింది. అన్ని వర్గాల ప్రజలు ఇబ్బంది పడుతున్నారని తెలిపారు. రాష్ట్రంలో ఇప్పుడున్నది అచ్చ కాంగ్రెస్ కాదు, పచ్చ కాంగ్రెస్ కాదు, లుచ్చ కాంగ్రెస్ అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఎద్దేవా చేశారు. తెలంగాణలో అసలైన కాంగ్రెస్ లేదని తెలంగాణ సమాజాం అనుకుంటుందన్నారు. మొదటి నుంచి వారికి కాకుండా మధ్యలో వచ్చిన వారికి అందలం ఎక్కించార న్నారు.

# కూకట్‌పల్లిలో భముల ధరలకు రెక్కలు గరిష్ఠంగా రూ.2.70 లక్షలకు విక్రయం

హైదరాబాద్: హైదరాబాద్‌లోని కూకట్‌పల్లి హౌసింగ్ బోర్డులో హౌసింగ్ బోర్డు భూములకు భారీ డిమాండ్ వచ్చింది. కేపీహెచ్‌బీ 7వ ఫేజ్‌లో బుధవారం నిర్వహించిన బహిరంగ వేలంలో 16 ఎంఐజీ ఓపెన్ ప్లాట్లు రికార్డు ధరలకు అమ్ముడయ్యాయి. ఈ వేలంలో గజం భూమి గరిష్ఠంగా రూ.2.70 లక్షలకు విక్రయించడం హాట్‌టాపిక్‌గా మారింది. హైదరాబాద్‌లోని ప్రధాన ప్రాంతాల్లో భూముల ధరలు ఏ స్థాయిలో ఉన్నాయో ఈ వేలం మరోసారి స్పష్టం చేసింది. అధికారులు నిర్వహించిన ఈ బహిరంగ వేలంలో ఒక్కో గజానికి కనీస ధరను రూ.1.60 లక్షలుగా నిర్ణయించగా, వేలంలో పలువురు బిడ్డర్లు పోటీ పడటంతో ధరలు గణనీయంగా పెరిగాయి. అత్యధికంగా ఒక ఎ÷-లాట్ గజం రూ.2.70 లక్షలకు అమ్ముడైంది. మరో ఎ÷-లాట్ గజం రూ.2.36 లక్షలకు విక్రయించారు. అదేవిధంగా మరో రెండు ప్లాట్లు గజం రూ.2.06 లక్షల చొప్పున అమ్ముడయ్యాయి. వేలంలో మొత్తం 19 మంది బిడ్డర్లు ఉత్సాహంగా పాల్గొని ఎ÷-లాట్ల కోసం పోటీపడ్డారు. ఈ పోటీ కారణంగా హౌసింగ్ బోర్డు నిర్దేశిరచిన కనీస ధర కంటే అనేక ప్లాట్లు అధిక ధరలకు విక్రయమయ్యాయి. మొత్తం 16 ఎ÷-లాట్ల విక్రయం ద్వారా హౌసింగ్ బోర్డుకు రూ.47.14 కోట్ల ఆదాయం సమకూరింది. వేలంలో గజం సగటు ధర రూ.1.79 లక్షలుగా నమోదైంది. కేపీహెచ్‌బీ ప్లాట్లకు భారీ డిమాండ్ ఉన్నట్లు ఈ వేలం ద్వారా మరోసారి వెల్లడైందని అధికారులు చెప్పారు. హైదరాబాద్‌లో కీలకమైన ప్రాంతాల్లో అందుబాటులోని హౌసింగ్ బోర్డు భూములకు కొనుగోలుదారుల నుంచి మంచి స్పందన వస్తోందని తెలిపారు. భూముల ధరలు పెరుగుతున్న నేపథ్యంలో ప్రభుత్వ ఆధ్వర్యంలోని హౌసింగ్ బోర్డు ఎ÷-లాట్లకు కూడా పోటీ నెలకొంటోందని అన్నారు. వేలం పక్రియను పూర్తిగా పారదర్శకంగా నిర్వహించినట్లు హౌసింగ్ బోర్డు అధికారులు వెల్లడించారు. వేలం ద్వారా వచ్చిన ఆదాయం హౌసింగ్ బోర్డు ఆర్థిక వనరులను పెంచడంలో కీలకంగా మారనుందని తెలిపారు. కేపీహెచ్‌బీ వైస్ చైర్మన్ వీపీ గౌతం మాట్లాడుతూ.. కేపీహెచ్‌బీ ఎ÷-లాట్లకు భారీ డిమాండ్ ఉందని పేర్కొన్నారు.

# ఉబర్‌లో 3,300 మంది ఉద్యోగుల తొలగింపు

న్యూఢిల్లీ ప్రముఖ అంతర్జాతీయ క్యాబ్ సేవల దిగ్గజం 'ఉబర్ టెక్నాలజీస్' తన ఉద్యోగులకు భారీ షాక్ ఇచ్చింది. సంస్థ పునర్వ్యవస్థీకరణలో భాగంగా ప్రపంచవ్యాప్తంగా సుమారు 3,300 మంది సిబ్బందిని తొలగిస్తున్నట్లు ప్రకటించింది. ఇది కంపెనీ మొత్తం ఉద్యోగుల్లో దాదాపు 10 శాతానికి సమానం. ఈ మేరకు సంస్థ సీఈవో దారా ఖోస్రోషాహి ఉద్యోగులకు ఈ-మెయిల్ ద్వారా అధికారిక సమాచారం అందించారు. సంస్థలో నిర్వహణ స్థాయిలను తగ్గించి, పనితీరును మరింత మెరుగుపరిచేందుకు ఈ కఠిన నిర్ణయం తీసుకున్నట్లు సీఈవో వెల్లడించారు. ఇటీవలి కాలంలో అనవసరమైన విభాగాలు, అదనపు మేనేజ్‌మెంట్ స్థాయిలు పెరిగాయని, ప్రస్తుత పరిస్థితుల్లో వాటి అవసరం లేదని ఆయన స్పష్టం చేశారు. రైడ్ షేరింగ్, డెలివరీ, రోబోట్యాక్సీ వంటి కీలక వ్యాపార విభాగాల్లో పెట్టుబడులను సమీక్షించనున్నట్లు వివరించారు. ఈ లేఆఫ్‌ల ప్రభావం 20 శాతం మంది మేనేజర్లతో పాటు, ఇతర స్థాయిల సిబ్బందిపై కూడా ఉంటుందని కంపెనీ పేర్కొంది. ఉద్యోగుల తొలగింపుతో పాటు, ఉబర్ తన రిమోట్ వర్క్ విధానానికి దాదాపు స్వస్తి పలికింది. భవిష్యత్తులో కేవలం ఒక శాతం మంది ఉద్యోగులకు మాత్రమే ఇంటి నుండి పనిచేసే అనుమతి ఉంటుందని, మిగిలిన వారంతా తప్పనిసరిగా కార్యాలయాల నుంచే విధులు నిర్వహించాలని ఆదేశించింది.

# కష్టాలను తీర్చడానికే నిరంతరం కృషి చేశాం

హైదరాబాద్: తెలంగాణలోని కాంగ్రెస్ ప్రభుత్వం వెయ్యి రోజుల పాలనను పూర్తి చేసుకుంది. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ... తమ ప్రజా పాలనలో సామాన్యుల కష్టాలను తీర్చడానికే నిరంతరం కృషి చేశామని అన్నారు. రాష్ట్రంలో తీవ్ర ఆర్థిక సంక్షోభం, గత ప్రభుత్వ అప్పుల భారం ఉన్నప్పటికీ, ఏ ఒక్క సంక్షేమ పథకాన్ని ఆపకుండా ప్రజల అవసరాలకు అనుగుణంగా పాలన కొనసాగిస్తున్నామని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ నేతలపై మంత్రి పొంగులేటి తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. గతంలో కేసీఆర్ 'వరి వేస్తే ఉరే' అన్నారని, కానీ తమ ప్రభుత్వం రాగానే వరి సాగుకు మద్దతుగా రూ.500 బోనస్ అందిస్తూ, వరి ఉత్పత్తిలో తెలంగాణను దేశంలోనే ప్రథమ స్థానంలో నిలిపామని గుర్తుచేశారు. రైతు సంక్షేమానికై ఇప్పటికే రూ.1.76 లక్షల కోట్లు ఖర్చు చేశామని తెలిపారు. బీఆర్ఎస్ హయాంలో గ్రూప్-1 ప్రశ్నాపత్రాలను అమ్ముకున్నారని ఆరోపించారు. గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన రూ.8.21 లక్షల కోట్లకు పైగా అప్పులు, నిలిచిపోయిన బకాయిలు, సర్పంచ్‌ల బకాయిలతో పాటు కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ నిధులను కూడా తమ ప్రభుత్వమే చెల్లిస్తోందని పేర్కొన్నారు. కేసీఆర్ పదేళ్ల పాలనలో పేదలకు రేషన్ కార్డులు కూడా ఇవ్వలేదని, కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన రెండేళ్లలోనే కొత్తగా 15 లక్షల రేషన్ కార్డులు మంజూరు చేసిందని తెలిపారు. అతి త్వరలోనే మరో 3 లక్షల మందికి కొత్తగా వితంతు, వృద్ధాప్య పింఛన్లు అందజేయబోతున్నామని ప్రకటించారు. కేటీఆర్ హద్దులు మీరి, కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీని ఉద్దేశించి సంస్కారహీనంగా మాట్లాడితే ప్రజలు ఎట్టి పరిస్థితుల్లోనూ క్షమించరని హెచ్చరించారు. బీఆర్ఎస్ నేతలు ధరణి పేరుతో కొల్లగొట్టిన భూములు, ఆస్తులపై విచారణ జరుగుతోందని, 22ఏ భూములపై అసెంబ్లీలో చర్చకు రావాలని సవాల్ విసిరారు. నిజమైన ప్రతిపక్ష హోదాకు కేసీఆర్ పూర్తిగా అనర్హుడని విమర్శించారు.ద

## పశ్చిమాసియాలో మళ్లీ ఉద్రిక్తతలు

టెహ్రాన్: పశ్చిమాసియాలో మళ్లీ ఉద్రిక్తతలు మొదలయ్యాయి. అమెరికా దాడులతో మళ్లీ అనిశ్చితి ఏర్పడింది. మంగళవారం రాత్రి అమెరికా దాడులు చేయడంతో ఇరాన్ కూడా ప్రతీకార దాడులకు దిగింది. ఇందుకు సంబంధించి ఇరాన్ మీడియాలో పలు కథనాలు వెలువడ్డాయి. ఇరాక్, జోర్డాన్‌పై ఇరాన్ ప్రత్యేక సైనిక దళం ఐఆర్‌జీసీ దాడి చేసింది. కువైత్, బహ్రెయిన్‌లో కూడా పేలుళ్లు సంభవించాయి. సిరిక్ ప్రాంతంలో అమెరికా దాడి వల్ల ఓ పెళ్లింట విషాదం సంభవించిందని ఇరాన్ మీడియా పేర్కొంది. ఓ చిన్నారి సహా నలుగురు మృతి చెందారని, 50 మంది గాయపడ్డారని తెలిపింది. ఈ ఉదంతంపై ఇరాన్ సుప్రీం లీడర్ మండిపడ్డారు. యూఎస్‌కు తీవ్ర హెచ్చరికలు జారీ చేశారు. యూఎస్‌కు తమ సైన్యం మర్చిపోలేని గుణపాఠం చెబుతుందని ఐఆర్‌జీసీ ప్రతినిధి హుస్సేన్ మొహబి పేర్కొన్నారు. ఈ దాడులు ఎందుకు చేశామా? అని చింతించేలా చేస్తామని హెచ్చరించారు. అయితే, హోర్ముజ్‌లో కమర్షియల్ నౌకలపై ఇరాన్ దాడి చేసే ప్రయత్నం చేయడంతోనే తాము దాడులు చేయాల్సి వచ్చిందని యూఎస్ సెంట్రల్ కమాండ్ తెలిపింది. మంగళవారం అర్ధరాత్రి నుంచి బుధవారం తెల్లవారుజాము వరకూ దాడులు కొనసాగాయని పేర్కొంది. ఇక తమ భూభాగం వైపు వస్తున్న 13 బాలిస్టిక్ మిసైల్స్‌ను మార్గమధ్యంలోనే ధ్వంసం చేశామని జోర్డాన్ మిలిటరీ పేర్కొంది. మరో మూడు మిసైల్స్ నిర్మానుష్య ప్రాంతంలో కూలిపోయాయని తెలిపింది. ఇరాన్ దాడుల వల్ల ఎలాంటి ప్రాణనష్టం జరగలేదని చెప్పింది. బుధవారం ఉదయం ఇరాన్ ప్రయోగించిన పలు మిసైల్స్‌ను అడ్డుకున్నామని మరో ప్రకటనలో కువైట్ తెలిపింది. బహ్రెయిన్‌లో కూడా పేలుళ్లు సంభవించినట్టు తెలిసింది. అమెరికా దాడుల్లో చిన్నారి మరణించినట్టు ఇరాన్ మీడియాలో వార్తలు రావడంపై యూఎస్ సెంట్‌కామ్ ప్రతినిధి స్పందించారు. ఇరాన్ దళాల లాగా తాము సామాన్య పౌరులను ఏనాడు టా÷-గ్గ÷ట్ చేయలేదని స్పష్టం చేశారు. దక్షిణ ఇరాన్‌లోని సిరిక్ కౌంటీలో ఉన్న కుహెస్తక్ నగరంలో ఘోరం జరిగింది. ఒక నివాస గృహంలో జరుగుతున్న పెళ్లి వేడుకపై అమెరికా సేనలు క్షిపణితో దాడి చేశాయి. ఈ భయంకరమైన దాడిలో ఒక చిన్నారి సహా ఐదుగురు ప్రాణాలు కోల్పోయారని, 50 మందికి పైగా తీవ్రంగా గాయపడ్డారని ఇరాన్ రెడ్ క్రెసెంట్ ప్రకటించింది. ఈ దారుణ ఘటనపై ఇరాన్ తీవ్రస్థాయిలో మండిపడింది. ఇదొక అత్యంత క్రూరమైన నేరమని అభివర్ణించింది. అమెరికా చేసిన ఈ దారుణ కాండకు కచ్చితంగా ప్రతీకారం తీర్చుకుంటామని ఇరాన్ విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ ప్రతినిధి ఇస్మాయిల్ బఘాయి సోషల్ మీడియా వేదికగా హెచ్చరించారు. అమాయకులైన పౌరులపై జరుగుతున్న ఈ దాడులను చూస్తూ అంతర్జాతీయ సమాజం మౌనం వహించడం అత్యంత ప్రమాదకరమని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. మౌనంగా ఉన్న దేశాలు రేపు తమ వంతు వచ్చినప్పుడు తీవ్ర పరిణామాలు ఎదుర్కోక తప్పదని బఘాయి తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. ళ్లి జరుగుతున్న ఇల్లు అమెరికా క్షిపణి శకలాలు తగలడంతో పూర్తిగా ధ్వంసమైంది.

## అంతుచిక్కని ప్రకృతి విలయం

న్యూఢిలీ: ప్రళయంలా విరుచుకుపడిన వరదలతో నేపాల్‌లో మరణమృదంగం కొనసాగుతోంది. ఊహించని విధంగా సంభవించిన ప్రకృతి విలయానికి అక్కడి ప్రజలు వేల సంఖ్యలో ప్రాణాలు వదిలారు. తాజా లెక్కల ప్రకారం వరద మృతుల సంఖ్య 1127కి చేరిందని అక్కడి అధికారిక వర్గాలు వెల్లడించాయి. ఇప్పటి వరకూ ఆచూకి దొరకని వారి సంఖ్య కూడా సుమారు 5 వేల మందిపైగా ఉంటుందని అంచనా వేశారు.నేపాల్ వరదల్లో ఒక్క చిత్వాన్ జిల్లాలోనే అత్యధికంగా అంటే 348 మంది మృతదేహాలను వెలికితీశారు సహాయక బృందాలు. వారితో పాటు మరో 6,541 మందిని ప్రాణాలతో కాపాడి సురక్షిత ప్రదేశాలకు తరలించాయి రెస్క్యూ టీమ్స్. నేపాల్‌లో వరదలతో ఏర్పడిన విధ్వంసానికి సంబంధించిన చేదుజ్ఞాపకాలు ఒక్కొక్కటిగా బయటపడుతున్నాయి. మొదట వెయ్యి మంది వరకు గల్లంతైనట్లుగా భావించిన అధికారులు ..ఇప్పుడు వరదల్లో చిక్కుకొని, గల్లంతైన వారిలో చనిపోయిన వారి సంఖ్యే 12 వందలకు చేరుకుంటోంది. 1127 మంది చనిపోయినట్లుగా నేపాల్ పోలీస్ వర్గాలు అధికారికంగా ప్రకటించాయి. ఇక వరదల్లో గల్లంతై, బురదల్లో చిక్కుకుపోయిన వాళ్ల సంఖ్య కూడా 4858 మంది వరకు ఉన్నారని అక్కడి జనాభా లెక్కల ప్రకారం తెలుస్తోంది. మరీ ముఖ్యంగా చిత్వాన్ జిల్లాలోనే అత్యధిక సంఖ్యలో మృతదేహాలను వెలికి తీశారు. గత వారం రోజులకుపైగా కొనసాగుతున్న సహాయకచర్యల్లో భాగంగా ఇప్పటి వరకు 348 మృతదేహాలను వెలికితీశారు. నవల్‌పరాసి ఈస్ట్‌లో 217, నవల్‌పరాసి వెస్ట్‌లో 190, నువాకోట్‌లో 155 మంది ప్రాణాలు కోల్పోయారు. ధాడింగ్, గోర్ఖా, రసువా, తనాహుల జిల్లాల్లో కూడా చనిపోయిన వారి సంఖ్యలో వందల్లోనే ఉంటుందని అధికారులు భావిస్తున్నారు. ఇక నేపాల్ వరదల్లో చిక్కుకున్న వారు, గల్లంతైన వారితో పాటు తీవ్రంగా గాయాలపాలైన వాళ్ల కోసం కోసం రెస్క్యూ బృందాలు విస్తృతంగా శ్రమిస్తున్నాయి. 7,912 మంది పోలీసు సిబ్బంది వరదలు సంభవించిన 4 జిల్లాల్లో 6,541 మందిని రెస్క్యూ టీమ్‌లు సురక్షితంగా రక్షించాయి. ఇప్పటివరకు లభ్యమైన మృతదేహాల్లో కేవలం 95 మృతదేహాలను మాత్రమే కుటుంబ సభ్యులు గుర్తించి తీసుకెళ్లారని నేపాల్ ప్రధాని బాలెన్ షా తెలిపారు.

భారత్ ప్రతినిధి
తెలుగు దిన పత్రిక

గుంటూరు వార్తలు
గురువారం, 03 సెప్టెంబర్ 2026



# బియ్యం అక్రమ రవాణా అరికట్టుటకు పటిష్ట చర్యలు





**గుంటూరు, 02 సెప్టెంబర్ 2026, భారత్ ప్రతినిధి న్యూస్ :** ప్రజా పంపిణీ వ్యవస్థ (పి.డి.ఎస్) బియ్యం అక్రమ రవాణా అరికట్టుటకు పటిష్ట చర్యలు తీసుకుంటున్నట్లు వట్టిచెరుకూరు తహసిల్దార్ కె. రాజీవ్ కుమార్ తెలిపారు. మంగళవారం "చౌక బియ్యం పక్కదారి" శీర్షికన ప్రత్తిపాడు, పెదనందిపాడు, కాకుమాను మండలాల నుండి వట్టిచెరుకూరు మండలం అనంతవరప్పాడుకు బియ్యాన్ని లారీలలో ఎగుమతి చేస్తున్నారని పేర్కొంటూ ఒక దిన పత్రికలో ప్రచురితమైన వార్తపై తహసిల్దార్ స్పందిస్తూ ప్రభుత్వం పేదలకు ఉచితంగా పంపిణీ చేస్తున్న పి.డి.ఎస్ బియ్యం అక్రమ రవాణాను అరికట్టే క్రమంలో ప్రతి నెలా రాత్రి పగలు గస్తీ నిర్వహిస్తున్నామన్నారు. అక్రమ రవాణా చేస్తున్న వాహనాలను పట్టుకుని, క్రిమినల్ కేసులతో పాటుగా నిత్యావసర సరు కుల చట్టం, 1955 ప్రకారం 6ఏ కేసు లను నమోదు చేస్తున్నామని వివరించారు. గత రెండు సంవత్సరాల కాలంలో 3 సార్లు మిల్లు లపై, 2 రేషన్ షాపులపై, 6 వాహ నాలపై, 5 అనధికారిక స్థలాలలో దాడులు నిర్వహించి 16 కేసులను నమోదు చేసి, 558.11 క్విం టాళ్ళ బియ్యాన్ని సీజ్ చేశామని చెప్పారు. బియ్యం అక్రమ రవాణాను అరికట్టే క్రమంలో మొత్తం రేషన్ షాపులలో 1/3 భాగం అనగా 42 దుకాణాలను ఇన్స్పెక్షన్ యాప్ ద్వారా ప్రతి నెలా తనిఖీ చేయుట జరుగుతోందని వివరించారు. వట్టిచెరుకూరు మండలం అనంతవరప్పాడు గ్రామం లోన గల శ్రీవల్లి రైస్ మిల్లుపై తనిఖీ నిర్వహించగా ఎటువంటి పి.డి.ఎస్ బియ్యం నిల్వలు గుర్తించుట జరుగలేదని స్పష్టం చేశారు. ప్రతి నెలా పి.డి.ఎస్ బియ్యం అక్రమ రవాణా అరికట్టుటకు తగు చర్యలు తీసుకొనుట జరుగుతోందని చెప్పారు. అక్రమ రవాణాను అరి కట్టు టకు ఎప్పటికప్పుడు సకాలంలో గస్తీ, తనిఖీలు నిర్వహిస్తూ, అక్ర మాలు గుర్తించినప్పుడు నిబంధనల మేరకు తగిన చట్టపరమైన చర్యలు తీసుకుంటున్నామని వివరణ ఇచ్చారు.

# విలీన గ్రామాల్లో పెండింగ్ పనులు పై సమగ్ర నివేదిక ఇవ్వాలి

జీఎంసీ కమిషనర్ కె.మయూర్ అశోక్



**గుంటూరు, 02 సెప్టెంబర్ 2026, భారత్ ప్రతినిధి న్యూస్ :** గుం టూరు నగరపాలక సంస్థ పరిధిలోని విలీన గ్రామాల్లో పెండింగ్ అభివృద్ధి పనులు, మౌళిక వసతుల కల్పనపై సమగ్ర నివేదిక ఇవ్వా లని నగర కమిషనర్ కె.మయూర్ అశోక్ ఇంజినీరింగ్ అధికా రులను ఆదేశించారు. బుధవారం చౌడవరం, జూనం చుండూరు, పొత్తూరు తదితర ప్రాంతాల్లోపర్యటించి, అధికారులకు తగు ఆదే శాలు జారీ చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ, నగర శివారు ప్రాంతాల్లో త్రాగునీటి సరఫరా, వీధి దీపాలు, రోడ్లు, డ్రైన్లు, శ్మశానవాటికలపై వార్డ్ ల వారీగా సమగ్ర నివేదిక ఇవ్వాల న్నారు. అదేవిదంగా సదరు నివేదికలో ఇప్పటి వరకు జరిగిన అభివృద్ధి పనులు, బిల్లుల చెల్లింపు, పెండింగ్ పనుల వివరాలు కూడా అందించాలన్నారు. జూనం చుండూరులో శ్మశానవాటికలో అపరకర్మలకు గది నిర్మాణం, అదే ప్రాంతంలో రోడ్ నిర్మాణంకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని, జాతీయ రహదారి నుండి రావడా నికి ఇబ్బంది లేకుండా వీధి దీపాలు ఏర్పాటు చేయాలని ఏఈని ఆదేశించారు. వీధి కుక్కలకు ఏబీసి చేయడం, ఇంటింటి చెత్త సేక రణ నూరు శాతం జరిగేలా చర్యలు తీసుకోవాలని ఎస్ఎస్ ని ఆదేశించారు. పొత్తూరులో శ్మశానవాటిక ఏర్పాటుకు ప్రతిపాదిత స్థలాన్ని పరిశీలించి, స్థలాన్ని జిఎంసికి అప్పగించడంపై రెవెన్యూ అధికారులతో సమన్వయం చేసుకోవాలని పట్టణ ప్రణాళిక అధికా రులను ఆదేశించారు. జిందాల్ ప్లాంట్ ఎదుట బయోగ్యాస్ ప్రతి పాదిత స్థలాన్ని పరిశీలించి, ప్లాంట్ ఏర్పాటుపై తగిన చర్యలు తీసు కోవాలని ఎస్ఈని ఆదేశించారు. ఈ పర్యటనలో ఎస్ఈ సుంద ర్రామిరెడ్డి, సిటి ప్లానర్ రాంబాబు, డిఈఈ సతీష్, ఎస్ఎస్ వెంక టప్పయ్య, సర్వేయర్ సుభాని, ప్రజారోగ్య, పట్టణ ప్రణాళిక, ఇంజి నీరింగ్ అధికారులు, సచివాలయ కార్యదర్శులు పాల్గొన్నారు.

# ఇంటింటికి కూటమి ప్రభుత్వం కార్యక్రమంలో గుంటూరు పశ్చిమ రికార్డు

83,638 గృహాల సందర్శనతో రాష్ట్రంలోనే ఆదర్శంగా నిలిచిన పార్టీ శ్రేణులు : ఎమ్మెల్యే గళ్ళా మాధవి





**గుంటూరు, 02 సెప్టెంబర్ 2026, భారత్ ప్రతినిధి న్యూస్ :** ఆంధ్ర ప్రదేశ్‌లో ఎన్డీయే కూటమి ప్రభుత్వం రెండేళ్ల పాలన పూర్తి చేసు కున్న సందర్భంగా తెలుగుదేశం పార్టీ చేపట్టిన "ఇంటింటికి కూటమి ప్రభుత్వం" కార్యక్రమాన్ని గుంటూరు పశ్చిమ నియోజక వర్గంలో విజయవంతం చేస్తున్న పార్టీ నాయకులు, కార్యకర్తలను గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే గళ్ళా మాధవి అభినం దించారు. బుధవారం గుంటూరు పశ్చిమ నియోజకవర్గ టీడీపీ కార్యాలయంలో నిర్వహించిన కార్యకర్తల గ్రీవెన్స్ కార్యక్ర మంలో పార్టీ నాయకులు, కార్యకర్తల నుంచి అర్జీలు స్వీకరించారు. అనం తరం ఎమ్మెల్యే మీడియాతో మాట్లాడుతూ, గుంటూరు పశ్చిమ నియోజకవర్గ పరిధిలో మొత్తం 83,638 గృహాలను సుమారు 90 శాతం మేర సందర్శించి, కూటమి ప్రభుత్వ రెండేళ్ల పాలనలో సాధించిన విజయాలను ప్రజలకు వివరించడంతో పాటు, వారి సమస్యలు, సూచనలను సేకరించి ఆన్‌లైన్‌లో నమోదు చేయడం ద్వారా పార్టీ శ్రేణులు రికార్డు స్థాయి పనితీరును కనబరిచాయని అన్నారు. ప్రజల వద్దకు వెళ్లి వారి అభిప్రాయాలను తెలుసుకోవడం, సంక్షేమం మరియు అభివృద్ధి కార్యక్రమాలను వివరించడం ప్రజా ప్రభుత్వ లక్షణమని పేర్కొన్నారు. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో ప్రజాప్రతినిధులు ప్రజల్లోకి వెళ్లడానికి కూడా వెనుకంజ వేసేవారని, ప్రజలకు అందుబాటులో ఉండకుండా వ్యవహరించారని విమర్శిం చారు. అయితే ప్రస్తుతం కూటమి ప్రభుత్వ ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు ఇంటింటికీ వెళ్లి ప్రజలను కలుస్తుంటే వారు ఆప్యాయంగా స్వాగతిస్తున్నారని చెప్పారు. ప్రజలకు చేరువగా ఉండే ప్రజా ప్రభుత్వానికి, ప్రజలకు దూరంగా ఉండే నియంతృత్వ ప్రభు త్వానికి ఉన్న తేడా ఇదేనని వైసీపీ నేతలు గమనించాలన్నారు. కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్ర మాలకు ప్రజల నుంచి విశేష ఆదరణ లభిస్తోందని తెలిపారు. జగన్ రెడ్డి ఇతరులు చేసిన పనులకు క్రెడిట్ తీసుకునే ప్రయత్నాలు చేయడం ప్రజలకు స్పష్టంగా కనిపిస్తోందన్నారు. జగన్ రెడ్డి క్రెడిట్ చోరీ రాజకీయాలకు పాల్పడుతున్న తీరును చూసి ఆ పార్టీ నాయ కులే నవ్వుకుంటున్న పరిస్థితి ఏర్పడిందని ఎద్దేవా చేశారు. రాష్ట్ర అభివృద్ధి, ప్రజా సంక్షేమమే లక్ష్యంగా ముఖ్యమంత్రి నారా చంద్ర బాబు నాయుడు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం ముందుకు సాగుతోందని, ప్రజల ఆశీర్వాదాలతో మరింత వేగంగా అభివృద్ధి కార్యక్రమాలు అమలు చేస్తామని గళ్ళామాధవి పేర్కొన్నారు.

## పెదకాకాని అమ్మవారి మంగళసూత్రాలు చోరీ కేసు నిందితుడు అరెస్ట్

68 గ్రాముల బంగారు ఆభరణాలు స్వాధీనం

**పెదకాకాని, 02 సెప్టెంబర్ 2026, భారత్ ప్రతినిధి న్యూస్ :** పెదకాకాని శ్రీ మల్లేశ్వరస్వామి దేవస్థానంలో జరిగిన బంగారు ఆభరణాల చోరీ కేసును పోలీసులు ఛేదించారు. ఈ ఘటనకు సంబంధించి నిందితుడిని అరెస్ట్ చేసి, అతడి వద్ద నుంచి మొత్తం 68 గ్రాముల బంగారు ఆభరణాలను స్వాధీనం చేసుకున్నారు. చోరీ ఘటనపై క్రైం నంబర్ 448/2026 కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టిన పోలీసులు నిందితుడిని గుర్తించి అదుపులోకి తీసుకున్నారు. అతడి వద్ద నుంచి 50 గ్రాముల నాగాభరణం, రెండు బంగారు మంగళసూత్రాలు, బంగారు గుత్తిని స్వాధీనం చేసుకున్నట్లు పోలీసులు తెలిపారు. అనంతరం నిందితుడిని న్యాయస్థానంలో హాజరుపరిచినట్లు వెల్లడించారు. కేసును ఛేదించి చోరీ సొత్తును స్వాధీనం చేసుకున్న పోలీసు సిబ్బందిని అధికారులు అభినందించారు.

## రోడ్డు ప్రమాదాల నివారణే లక్ష్యంగా "స్టాప్ - వాష్ అండ్ గో" కార్యక్రమం



**గుంటూరు, 02 సెప్టెంబర్ 2026, భారత్ ప్రతినిధి న్యూస్ :** గుంటూరు జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ ఆదేశాల మేరకు రాత్రి వేళల్లో రోడ్డు ప్రమాదాల నివారణ, ప్రజల భద్రత దృష్ట్యా జిల్లా వ్యాప్తంగా విజిబుల్ పోలీసింగ్‌ను మరింత విస్తృతంగా నిర్వ హిస్తున్నారు. ఈ నేపథ్యంలో గుంటూరు టోల్‌గేట్‌తో పాటు జాతీయ రహదారులు, ప్రధాన కూడళ్లు, రద్దీ ప్రాంతాలు మరియు ప్రమాదాలకు ఆస్కారం ఉన్న ప్రాంతాల్లో పోలీసులు ప్రత్యేక వాహన తనిఖీలు చేపట్టారు. రాత్రి నుంచి తెల్ల వారుజాము వరకు హైవే పెట్రోలింగ్ బృందాలు నిరంతరంగా గస్తీ నిర్వహిస్తూ వాహనాల తనిఖీలు చేపడుతున్నాయి. రాత్రి వేళల్లో ఎక్కువసేపు వాహనాలు నడిపే లారీ, బస్సు మరియు ఇతర వాహనాల డ్రైవర్లకు అలసట కారణంగా ప్రమాదాలు సంభవించకుండా ఉండేందుకు "స్టాప్ – వాష్ అండ్ గో" కార్యక్రమాన్ని అమలు చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా డ్రైవర్లను కొద్దిసేపు ఆపి విశ్రాంతి తీసుకునేలా చేయ డంతో పాటు, నీటితో ముఖం కడుక్కొని అప్రమత్తంగా ప్రయా ణాన్ని కొనసాగించాలని సూచిస్తున్నారు. అలసటగా అని పించినప్పుడు రోడ్డు పక్కన కాకుండా, గుర్తించిన పార్కింగ్ ప్రదేశాలు లేదా సురక్షిత విశ్రాంతి కేంద్రాల్లోనే వాహనాలను నిలిపి విశ్రాంతి తీసుకోవాలని పోలీసులు సూచించారు. రహదారి మార్జిన్‌లో వాహనాలు నిలిపివేయడం ఇతర వాహన దారులకు ప్రమాదకరమని హెచ్చరించారు. అదేవిధంగా అతివేగం, రాంగ్ రూట్‌లో ప్రయాణించడం, మద్యం సేవించి వాహనం నడపడం, అధిక ప్రయాణికులతో వాహనాలు నడపడం వంటి ట్రాఫిక్ నిబంధనల ఉల్లంఘనలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ప్రజల భద్రతే మా లక్ష్యమని జిల్లా ఎస్పీ తెలియజేశారు.

# వైఎస్సార్ సేవలు చిరస్మరణీయం



17వ వర్ధంతి సందర్భంగా వైఎస్ఆర్‌సిపి శ్రేణులు ఘన నివాళులు

**గుంటూరు, 02 సెప్టెంబర్ 2026, భరత్ ప్రతినిధి న్యూస్ :** దివంగత ముఖ్య మంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి 17వ వర్ధంతి సందర్భంగా గుంటూరు నగరం లోని 25వ వార్డు లక్ష్మీనగర్, నల్లపాడు రోడ్డులోని వైఎ స్సార్ విగ్రహం వద్ద వైఎస్సార్‌సీపీ నాయ కులు, కార్యకర్తలు ఘనంగా నివాళులర్పిం చారు. వైఎస్సార్ సీపీ ఎమ్మెల్సీ యేసురత్నం, నరస రావు పేట పార్లమెంటు నియోజకవర్గ ఇన్‌చార్జి మోదుగుల వేణుగోపాల్‌రెడ్డి వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సంద ర్భంగా వైఎ స్సార్ పేదలు, రైతులు, మహిళలు, విద్యా ర్థుల సంక్షేమానికి చేసిన కృషిని వారు స్మరిం చుకున్నారు. వైఎస్సార్ హయాంలో అమలు చేసిన సంక్షేమ పథకాలు, చేప ట్టిన అభివృద్ధి కార్యక్రమాలు ప్రజల జీవితాల్లో గణనీయ మైన మార్పు తీసుకొచ్చా యని నాయకులు పేర్కొన్నారు. ప్రజల సంక్షేమమే ధ్యేయంగా పనిచేసిన వైఎస్సార్ సేవలు ప్రజల హృద యా ల్లో చిరస్థాయిగా నిలిచిపోతాయని అన్నారు. వైఎస్సార్ ఆశయాలను స్ఫూర్తిగా తీసు కుని ప్రజా సమస్యల పరిష్కారానికి పార్టీ శ్రేణులు కృషి చేయా లని పిలుపునిచ్చారు. ప్రజలకు అండగా ఉంటూ వారి సమస్య లపై నిరంతరం పోరాడాలని సూచిం చారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ ప్రచార కమిటీ వైస్ ప్రెసిడెంట్ ముక్కు శివశంకర్‌రెడ్డి, వెంకటేశ్వరరెడ్డి, కృష్ణా రెడ్డి, పరమే శ్వర్‌రెడ్డి తదితర నాయకులు, కార్యకర్తలు, వైఎస్సార్ అభి మానులు పాల్గొన్నారు. వైఎ స్సార్ విగ్రహానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. వైఎస్సార్ ప్రజా సంక్షేమం కోసం చేసిన సేవలను స్మరించుకుంటూ, ఆయన ఆశయాల సాధనకు కృషి చేయడమే ఆయ నకు నిజమైన నివాళి అని నాయకులు పేర్కొన్నారు.

# జలయజ్ఞం తో రాష్ట్రాని సస్యశ్యామలం చేసింది వైఎస్ఆర్ : నంబూరు శంకరరావు

17వ వర్ధంతి సందర్భంగా పులిచింతల జలాలతో అభిషేకం చేసిన మాజీ ఎమ్మెల్యే నంబూరు శంకరరావు





**పెదకూరపాడు, 02 సెప్టెంబర్ 2026, భారత్ ప్రతినిధి న్యూస్ :** జలయజ్ఞం అంటే గుర్తొచ్చేది ఒకేఒక్క నాయకుడు దివంగత నేత వై.యస్ రాజశేఖరరెడ్డి మాత్రమేనని పెదకూరపాడు నియోజ కవర్గ మాజీ శాసనసభ్యులు నంబూరు శంకరరావు అన్నారు. దివంగత నేత వై యస్ రాజశేఖరరెడ్డి 17వ వర్ధంతి సందర్భంగా బుధవారం అచ్చంపేట మం డలం మాదిపాడు శివారులోని కంచుబోడు తండాలో ఏర్పాటు చేసిన దివంగత నేత డా. వై యస్ రాజ శేఖరరెడ్డి విగ్రహాన్ని మాజీ ఎమ్మెల్యే నంబూరు శంకరరావు ఆవిష్కరణ చేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జలయజ్ఞం అంటే గుర్తుకు వచ్చేది ఒకేఒక్క నాయకుడు వైఎస్ఆర్ అని, పోలవరం, వెలిగొండ, పులిచింతల వంటి ప్రాజెక్ట్ లు ప్రారంభించి జల ప్రదాత గా నిలిచారన్నారు. నేడు వారి వర్ధంతి సందర్భంగా పులిచింత ప్రాజెక్ట్ నీళ్లతో జాలాభిషేకం చేయడం జరిగిందన్నారు. ప్రజా సంక్షేమమే ద్వేయం గా రైతులకు, విద్యార్థులకు, మహిళలకు, పేద బడుగు బలహీన వర్గాల ప్రజలకోసం ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టిన మహానేత రాజశేఖరరెడ్డి అని కొనియాడారు. పోలవరం, వెలిగొండ, పులిచింతల ప్రాజెక్ట్ లను శంకుస్థాపన చేసి, పనులు కూడా చేస్తే నేడు చంద్రబాబు నాయుడు తానే చేసానని డబ్బా కొట్టుకుంటున్నారని ఏద్దేవా చేశారు. కూటమి ప్రభు త్వం మాటల ప్రభుత్వమే తప్పా చేతల ప్రభుత్వం కాదన్నారు. రాజన్న రాజ్యం మళ్ళీ జగనన్న తోనే సాధ్యం అయ్యిందని మళ్ళీ మన ప్రభుత్వం వచ్చి సంక్షేమ పాలన కోనసాగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వై యస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయ కులు, కార్యకర్తలు, అభిమానులు, ప్రజలు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# తెలుగు వారి గుండెల్లో మరుపులేని జ్ఞాపకం

## సంక్షేమ పథకాల్లో చెరగని సంతకం డాక్టర్ వైయస్ఆర్





**ఇబ్రహీంపట్టణం, 02 సెప్టెంబర్ 2026, భారత్ ప్రతినిధి న్యూస్ :** దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వై.యస్.రాజశేఖర్ రెడ్డి 17వ వర్ధంతి సందర్భంగా ఇబ్రహీంపట్టణం రింగ్ సెంటర్, గాంధీ బొమ్మ వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మాజీ మంత్రి, మైలవరం నియోజకవర్గ సమన్వయకర్త జోగి రమేష్ పాల్గొని వై.యస్.ఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి, పేదలకు పండ్లు పంచారు. ఈ సందర్భంగా వై.యస్.ఆర్ ని స్మరించుకుంటూ, పేద ప్రజలకు ఆయన చేసిన ఎనలేని సేవలను గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# ఆలయాల అభివృద్ధికి టీటీడీ 'శ్రీవాణి' నిధులు

## ఎమ్మెల్యే కోళ్ల లలితకుమారికి గ్రామస్తుల కృతజ్ఞతలు



**కొత్తవలస, 02 సెప్టెంబర్ 2026, భారత్ ప్రతినిధి న్యూస్ :** విజయనగరం జిల్లా కొత్తవలస మండలం పరిధిలోని మిందివలస రామచంద్రాపురం, రాజపాత్రునిపాలెం గ్రామాల్లో వెలసిన పురాతన ఆలయాల అభివృద్ధికి తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) శ్రీవాణి ట్రస్ట్ ద్వారా భారీగా నిధులు మంజూరయ్యాయి. మిందివలస రామచంద్రాపురంలోని శ్రీశ్రీశ్రీ బంగారమ్మ తల్లి ఆలయం, రాజపాత్రునిపాలెంలోని శ్రీశ్రీశ్రీ రావలమ్మ తల్లి అమ్మవారి ఆలయాలకు టైప్-సి కేటగిరీ కింద భజన మందిరాల నిర్మాణానికి ఒక్కో ఆలయానికి రూ. 40 లక్షల చొప్పున నిధులను మంజూరు చేశారు. శృంగవరపుకోట నియోజకవర్గ శాసనసభ్యురాలు కోళ్ల లలితకుమారి ప్రత్యేక చొరవ, కృషి ఫలితంగానే ఈ నిధులు విడుదలయ్యాయని స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ సందర్భంగా రెండు గ్రామాల ఆలయ కమిటీ ప్రతినిధులు, ప్రముఖులు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో ఎల్.కోటలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయానికి చేరుకున్నారు. తమ గ్రామాల్లోని అమ్మవార్ల ఆలయాల వద్ద భజన మందిరాల నిర్మాణానికి రూ. 80 లక్షల శ్రీవాణి నిధులు మంజూరు చేయించినందుకు ఎమ్మెల్యే కోళ్ల లలితకుమారిని కలిసి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఆమెకు శాలువా కప్పి, పూలమాలలు వేసి ఘనంగా సత్కరించారు. అమ్మవార్ల శేషవస్త్రాలు, ప్రసాదాలను అందజేసి ఆశీర్వచనాలు అందించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే లలితకుమారి మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో ఆధ్యాత్మిక వాతావరణాన్ని పెంపొందించడం, భక్తులకు మౌలిక వసతులు కల్పించడమే లక్ష్యంగా శ్రీవాణి నిధుల ద్వారా ఆలయాలను తీర్చిదిద్దుతున్నామని పేర్కొన్నారు. నిధులు సద్వినియోగం చేసుకుని త్వరిత గతిన పనులు నాణ్యతా ప్రమాణాలతో పూర్తి చేయాలని గ్రామ పెద్దలకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల స్థానిక ప్రజాప్రతినిధులు, ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు, భక్తులు పాల్గొన్నారు.

# విలేకరులకి నివేశిన స్థలాలు ఇచ్చే బాధ్యత నాది

## నియోజకవర్గ వైసిపి సమన్వయకర్త అంబటి మురళి



**గుంటూరు/పెదకాకాని, 02 సెప్టెంబర్ 2026, భారత్ ప్రతినిధి న్యూస్ :** బుధవారం దివంగత ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి సందర్భంగా పెదకాకాని వచ్చిన అంబటి మురళి స్థానిక విలేకరిని వారి సమస్యల గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. 2014 నుంచి స్థానిక ఎమ్మెల్యే ఇళ్ల స్థలాలు ఇస్తామని చెప్పి మభ్యపెడుతూ కాలయాపన చేస్తున్నారని దయ చేసి మీరైనా న్యాయం చేయాలని అంబటి మురళి దృష్టికి విలేకరులు వారి సమస్యలను తీసుకురావడం జరిగింది. దీనికి స్పందించిన అంబటి మురళి నేను మీకు అండగా ఉంటాను కానీ ఎమ్మెల్యే మీ మండలంలోని విలేకరులకే కాదు పొన్నూరు నియోజకవర్గం లోని ఏ విలేకరికి అతను ఎమ్మెల్యేగా ఇంత వరకు న్యాయం చేయలేదని నేను తెలుసుకున్నాను భవిష్యత్తులో నియోజకవర్గంలోని విలేకరులందరికీ న్యాయం చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక విలేకరులు పాల్గొన్నారు.

# పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకల్లో ఎమ్మెల్యే గళ్ళా మాధవి








**గుంటూరు, 02 సెప్టెంబర్ 2026, భారత్ ప్రతినిధి న్యూస్ :** ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు మరియు సినీనటుడు నందమూరి హరికృష్ణ జయంతి సందర్భంగా గుంటూరు పశ్చిమ నియోజకవర్గ పరిధిలో నిర్వహించిన పలుసేవా కార్యక్రమాల్లో ఎమ్మెల్యే గళ్ళా మాధవి పాల్గొన్నారు. ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ జన్మదినాన్ని పురస్కరించుకుని శ్రీనివాస రావుపేటలో జనసేన పార్టీ అధికార ప్రతినిధి ఆళ్లహరి ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ఎమ్మెల్యే గళ్ళా మాధవి మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని పిలుపునిచ్చారు. అనంతరం మిర్చియార్డు డైరెక్టర్ కటకంశెట్టి విజయలక్ష్మి ఆధ్వర్యంలో బ్రాడిపేటలోని షిరిడి సాయి దీన జనసేవ సమితిలో నిర్వహించిన కార్యక్రమంలో ఎమ్మెల్యే విద్యార్థులకు పుస్తకాలు, పండ్లు పంపిణీ చేశారు. విద్యార్థులు విద్యతో పాటు మంచి విలువలను అలవరచుకుని ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షించారు. సమాజ అభివృద్ధిలో విద్య కీలక పాత్ర పోషిస్తుందని పేర్కొన్నారు.

**నందమూరి హరికృష్ణ జయంతి సందర్భంగా హెల్మెట్ ల మొక్కలు పంపిణీ చేసిన ఎమ్మెల్యే గళ్ళా మాధవి :** సినీనటుడు, మాజీ పార్లమెంట్ సభ్యుడు నందమూరి హరికృష్ణ జయంతి సందర్భంగా తిరువీధి హరికృష్ణ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ఎమ్మెల్యే గళ్ళా మాధవి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ అవగాహన కార్యక్రమం నిర్వహిస్తూ వాహనదారులకు హెల్మెట్లు పంపిణీ చేశారు. అలాగే ప్రజలకు మొక్కలు అందజేసి పర్యావరణ పరిరక్షణలో భాగస్వాములు కావాలని సూచించారు.

# పవన్ కళ్యాణ్ అంటే ప్రశ్నించే గొంతుక : ఎమ్మెల్యే నసీర్






**గుంటూరు, 02 సెప్టెంబర్ 2026, భారత్ ప్రతినిధి న్యూస్ :** తెలుగుచలన చిత్రరంగంలో అభిమానుల గుండెలను దోచుకున్న నటుడిగా, ఆలోచనల్లో కదిలే తత్వవేత్తగా, ప్రజల కష్టాల్లో పాలుపంచుకునే నాయకుడిగా ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ జీవితం ఆదర్శప్రాయమని గుంటూరు తూర్పు ఎమ్మెల్యే, అసెంబ్లీ మైనారిటీస్ కమిటీ చైర్మన్ నసీర్ అన్నారు. ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ జన్మదినోత్సవం సందర్భంగా బుధవారం స్థానిక పాత గుంటూరు రామ్మూర్తి వృద్ధాశ్రమంలో, ఎన్టీఆర్ బస్టాండ్ వద్ద ఇస్రాయిల్ పేట మెయిన్ రోడ్డులో, పాత గుంటూరు కాపు కళ్యాణ మండపంలో, నెహ్రూనగర్ 6వ లైన్ లో కేక్ కట్ చేసి అన్నదానం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నసీర్ మాట్లాడుతూ పవన్ కళ్యాణ్ అంటే ప్రశ్నించే గొంతుక అని తెలిపారు. తుపానులా దూసుకొచ్చే వ్యక్తిత్వం వెనుక ఎంతో నిశ్శబ్దమైన తపన ఉందని చెప్పారు. ఆయన వెండితెరపై ప్రదర్శించిన ఉద్వేగాలు లక్షలాది గుండెల్లో ఉత్సాహాన్ని నింపుతాయన్నారు. పవన్ కళ్యాణ్ తీసుకున్న నిర్ణయాలు ప్రజల భవిష్యత్తుపై నమ్మకాన్ని పెంచాయని చెప్పారు. నాయకత్వం అంటే నిరంతర బాధ్యత అని చాటుతూ ముందుకు సాగుతున్న ఆయన అడుగుల్లో ప్రతి ఒక్కరూ నడవాలని సూచించారు. ఓటములు ఎదురైనా అధైర్య పడకుండా, సిద్ధాంతాలకే కట్టుబడి నిలబడిన ఆయన ధైర్యం, నిబద్ధత ఆయనను ప్రజా నాయకుడిగా నిలబెట్టాయని తెలిపారు. రైతుల సమస్యలు, యువత ఉపాధి, మహిళల రక్షణ, పర్యావరణ పరిరక్షణ కోసం పవన్ కళ్యాణ్ పడ్డ తపన, చూపిన చొరవ అభినందనీయమన్నారు. రాష్ట్రంలో డిప్యూటీ స్పీకర్ పవన్ కళ్యాణ్ ప్రస్తానం ఉన్నతమని చెప్పారు. రాష్ట్ర ప్రగతి కోసం సీఎం చంద్రబాబు నాయుడుతో కలిసి పవన్ కళ్యాణ్ వేసిన అడుగులు ఎంతో కీలకమని తెలియజేశారు.

# వేడుకగా వర్సిటీ పూర్వ విద్యార్థుల సమ్మేళనం



**గుంటూరు, 02 సెప్టెంబర్ 2026, భారత్ ప్రతినిధి న్యూస్ :** ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం స్వర్ణోత్సవ వేడుకల్లో భాగంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం బుధవారం వర్సిటీ ప్రాంగణంలో ఘనంగా జరిగింది. దేశ, రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల్లో ఉన్న పూర్వ విద్యార్థులు పెద్ద సంఖ్యలో తరలిరావడంతో వర్సిటీ ప్రాంగణం సందడిగా మారింది. పాత మిత్రులను కలుసుకుని, నాటి జ్ఞాపకాలను నెమరువేసుకుంటూ పూర్వ విద్యార్థులు ఆనందోత్సాహాలతో గడిపారు. వర్సిటీ ఉపకులపతి ప్రొఫెసర్ కంచర్ల గంగాధరరావు అధ్యక్షతన డైక్‌మన్ ఆడిటోరియంలో జరిగిన ఈ కార్యక్రమానికి సుప్రీంకోర్టు సీనియర్ కౌన్సిల్ జస్టిస్ జి. రామకృష్ణ ప్రసాద్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. 1976 నుంచి 2026 వరకు వివిధ సంవత్సరాల్లో విశ్వవిద్యాలయంలో విద్యనభ్యసించిన పూర్వ విద్యార్థులు సమ్మేళనంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జస్టిస్ జి. రామకృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ, విశ్వవిద్యాలయ అభివృద్ధిలో బోధన, బోధనేతర సిబ్బంది పాత్ర అత్యంత కీలకమన్నారు. తమకు విద్యనందించిన విద్యా సంస్థకు పూర్వ విద్యార్థులు తిరిగి ఏమి అందించగలరనే ఆలోచనతో ముందుకు సాగాలని సూచించారు. విద్యార్థులు తమవంతుసహకారంఅందించాలని పిలుపునిచ్చారు.

# కేతనకొండలో ఘనంగా డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు







**ఇబ్రహీంపట్నం, 02 సెప్టెంబర్ 2026, భారత్ ప్రతినిధి న్యూస్ :** ఇబ్రహీంపట్నం మండల పరిధిలోని కేతనకొండ గ్రామంలో డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. అభిమాన నాయకుని పుట్టినరోజు సందర్భంగా కేతనకొండలోని అమ్మానాన్న వృద్ధాశ్రమంలో పవన్ కళ్యాణ్ వీరాభిమాని దండ శ్రీను ఆధ్వర్యంలో వృద్ధులకు పండ్లు పంపిణీ చేసి అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వృద్ధుల సమక్షంలో కూటమి పార్టీల నాయకులతో కలిసి కేక్ కట్ చేసి తమ అభిమాన నాయకుడికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అభిమానులు,కూటమి నాయకుల సమక్షంలో ఆనందోత్సవాల మధ్య జన్మదిన వేడుకల సందర్భంగా శ్రీను మాట్లాడుతూ పేదల పక్షపాతి తమ అభిమాని పవన్ కళ్యాణ్ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని జనసేన సిద్ధాంతాలకు అనుగుణంగా కేదార్ కొండ గ్రామంలో ఈరోజు భారీ అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందని అన్నారు. తమ అభిమాన నాయకుడు ఎల్లప్పుడూ మరెన్నో ఉన్నత పదవులు అధిరోహించాలని మనస్ఫూర్తిగా కోరుతున్నామని తెలిపారు.

# అమరావతి ఛాంపియన్స్ ను అభినందించిన జె.సి






**గుంటూరు, 02 సెప్టెంబర్ 2026, భారత్ ప్రతినిధి న్యూస్ :** అమరావతి ఛాంపియన్‌షిప్ రాష్ట్ర స్థాయి పోటీల్లో సత్తా చాటిన గుంటూరు జిల్లా క్రీడాకారులను జాయింట్ కలెక్టర్ అశుతోష్ శ్రీవాస్తవ అభినందించారు. తిరుపతిలో ఆగస్టు 24వ తేదీ నుంచి 27వ తేదీ వరకు నిర్వహించిన అమరావతి ఛాంపియన్‌షిప్ రాష్ట్రస్థాయి క్రీడా పోటీల్లో గుంటూరు జిల్లా క్రీడాకారులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచి పలు విభాగాల్లో విజేతలుగా నిలిచారు. రాష్ట్ర స్థాయి పోటీల్లో గుంటూరు జిల్లా క్రీడాకారులు 10 బంగారు పతకాలు, 9 వెండి పతకాలు సాధించారు. బాస్కెట్‌బాల్ అండర్ – 23 పురుషులు, వాలీబాల్ అండర్ – 23 మహిళల విభాగాల్లో ప్రథమ స్థానాన్ని సాధించి విజేతలుగా నిలిచారు. వివిధ క్రీడాంశాల్లో విజయం సాధించిన గుంటూరు జిల్లా క్రీడాకారులను జాయింట్ కలెక్టర్ ఆశుతోష్ శ్రీవాస్తవ అభినందిస్తూ మరిన్ని పతకాలు సాధించి జిల్లా కీర్తి ప్రతిష్ఠలు పెంచాలన్నారు. క్రీడలలో గుంటూరు జిల్లా అగ్రగామి కావాలని ఆకాంక్షించారు. భవిష్యత్తులో కూడా ఇదే స్ఫూర్తితో క్రీడల్లో రాణించి జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. గుంటూరు జిల్లా క్రీడాభివృద్ధి అధికారి అఫ్రోజ్ ఖాన్ కు ఉత్తమ క్రీడాభివృద్ధి అధికారి అవార్డు లభించడం పట్ల ప్రత్యేకంగా అభినందించారు. క్రీడాకారులను ప్రోత్సహించడంతో పాటు, వారికి అవసరమైన సహాయ సహకారాలు అందించేందుకు జిల్లా యంత్రాంగం ఎల్లప్పుడూ ముందుంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవిన్యూ అధికారి ఎన్.ఎస్.కె.ఖాజావలి, రెవిన్యూ డివిజనల్ అధికారి కె.శ్రీనివాసరావు, జిల్లా క్రీడాభివృద్ధి అధికారి అఫ్రోజ్ ఖాన్ పాల్గొన్నారు.

# విద్యా రంగ అభివృద్ధికి ప్రభుత్వం అధిక ప్రాధాన్యత : నారా లోకేష్







**పల్నాడు జిల్లా (నరసరావుపేట), 02 సెప్టెంబర్ 2026, భారత్ ప్రతినిధి న్యూస్ :** నరసరావుపేట నియోజకవర్గంలోని జవహర్‌లాల్ నెహ్రూ టెక్నలాజికల్ యూనివర్సిటీ (జేఎన్‌టీయూ)లో నూతనంగా నిర్మించిన భవనాల ప్రారంభోత్సవం, మరికొన్ని నూతన భవనాల నిర్మాణానికి శంకుస్థాపన కార్యక్రమాలు ముఖ్యఅతిథి నారా లోకేష్ చేతు మీదగా ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విశిష్ట అతిథులుగా రాష్ట్ర మంత్రి గొట్టిపాటి రవికుమార్, రాజ్యసభ సభ్యులు బాష్యం రామకృష్ణ, నరసరావుపేట పార్లమెంట్ సభ్యులు లావు శ్రీకృష్ణదేవరాయలు, చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు, శాసనమండలి సభ్యులు మర్రి రాజశేఖర్, నరసరావుపేట శాసనసభ్యులు డాక్టర్ చదలవాడ అరవింద్ బాబు, మాచర్ల శాసనసభ్యులు బ్రహ్మారెడ్డి, పెదకూరపాడు శాసనసభ్యులు బాష్యం ప్రవీణ్, జిల్లా కలెక్టర్ కృతిక శుక్లా, జేఎన్‌టీయూకే వైస్ ఛాన్సలర్ సి ఎస్ ఆర్ కె ప్రసాద్, యూనివర్సిటీ అధికారులు, ప్రజాప్రతినిధులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు. విద్యా రంగ అభివృద్ధికి ప్రభుత్వం అందిస్తున్న ప్రాధాన్యతకు నిదర్శనంగా జేఎన్‌టీయూలో చేపడుతున్న నూతన భవనాల నిర్మాణం నిలుస్తుందని మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. విద్యార్థులకు మెరుగైన మౌలిక వసతులు, ఆధునిక సౌకర్యాలు అందుబాటులోకి రావడంతో విద్యా ప్రమాణాలు మరింత మెరుగుపడనున్నాయని అన్నారు. ముందుగా




పల్నాడు జిల్లా నరసరావుపేటకు తొలిసారిగా విచ్చేసిన నారా లోకేష్ కి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు వేలాదిగా తరలివచ్చి ఘన స్వాగతం పలికారు.

# తెలంగాణ చరిత్రను తుడిచేస్తున్నారు..

## కాంగ్రెస్, బీఆర్ఎస్, మజ్లిస్‌పై బీజేపీ ఫైర్..!

## సెప్టెంబర్ 17ను పాఠ్యపుస్తకాల్లో చేర్చుతాం

## బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్ రావు

**హైదరాబాద్,సెప్టెంబర్ 2:** కాంగ్రెస్, బీఆర్ఎస్, మజ్లిస్ మూడు పార్టీలు కలిసి హైదరాబాద్, తెలంగాణ అస్తిత్వాన్ని, నిజాం వ్యతిరేక పోరాట చరిత్రను తుడిచివేసే ప్రయత్నం చేస్తున్నాయని బీజేపీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్ రావు ఆరోపించారు. తెలంగాణ విమోచన దినోత్సవం సందర్భంగా హనుమకొండ జిల్లా పరకాలలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. బీజేపీ ఉన్నంతకాలం తెలంగాణ ప్రజలకు పోరాట చరిత్రను వివరిస్తూనే ఉంటామని.. తాము అధికారంలోకి వస్తే సెప్టెంబర్ 17 గొప్పతనాన్ని పాఠ్యపుస్తకాల్లో చేర్చుతామని ప్రకటించారు. హనుమకొండ జిల్లా పరకాలలో తెలంగాణ విమోచన దినోత్సవ వారోత్సవాల్లో భాగంగా బీజేపీ ఆధ్వర్యంలో భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. అనంతరం పరకాలలోని అమరధామం వద్ద రామచందర్ రావు అమరవీ-రులకు నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈ ఏడాది తెలంగాణ విమోచన దినోత్సవ వేడుకల ప్రారంభంలో పరకాల అమరధామం వద్ద నివాళులర్పించే అవకాశం రావడం తనకు గొప్ప గౌరవంగా భావిస్తున్నానని చెప్పారు. 1947లో ఇదే రోజున ఇదే ప్రాంతంలో దక్షిణాది జలియన్ వాలా బాగ్ గా చెప్పుకునే ఘటన చోటుచేసుకుందని రామచందర్ రావు పేర్కొన్నారు. జాతీయ జెండాను ఆవిష్కరించేందుకు గ్రామస్తులు సమావేశమైన సమయంలో రజాకారులు, నిజాం పోలీసులు వారిపై విచక్షణారహితంగా కాల్పులు జరిపారని.. ఈ ఘటనలో 22 మంది మరణించగా, పలువురు గాయపడ్డారని తెలిపారు. తెలంగాణ పోరాట చరిత్రలో కీలకమైన ఈ ఘటనను కొన్ని రాజకీయ పార్టీలు ఉద్దేశపూర్వకంగా విస్మరించాయని ఆయన ఆరోపించారు. అమరవీరుల త్యాగాలను చరిత్ర నుంచి ఎవరూ చెరిపివేయలేరని రామచందర్ రావు అన్నారు. త్రివర్ణ పతాకం కోసం వారు ప్రదర్శించిన ధైర్యం, చేసిన త్యాగాలు తరతరాలకు స్ఫూర్తిగా నిలుస్తాయని పేర్కొన్నారు. నిజాం వ్యతిరేక పోరాటానికి ప్రేరణ ఇచ్చిన వందేమాతరం గీతాన్ని కాంగ్రెస్ పార్టీ అవమానపరుస్తోందని విమర్శించారు. సెప్టెంబర్ 17న తెలంగాణలోని ప్రతి గ్రామంలో విద్యార్థులు, యువత, ప్రజలు వందేమాతరం గీతాన్ని ఆలపించాలని పిలుపునిచ్చారు. ఇక తెలంగాణ విమోచన దినోత్సవాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం అధికారికంగా ఎందుకు నిర్వహించడం లేదని రామచందర్ రావు ప్రశ్నించారు. మజ్లిస్ పార్టీకి భయపడే కారణంగానే ప్రభుత్వం సెప్టెంబర్ 17ను అధికారికంగా నిర్వహించడం లేదని ఆరోపించారు. ఇది కేవలం ఒక రాజకీయ అంశం కాదని.. తెలంగాణ ఆత్మగౌరవానికి సంబంధించిన విషయమని అన్నారు. తెలంగాణలో బీజేపీ అధికారంలోకి వస్తే సెప్టెంబర్ 17 విమోచన దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహించడంతో పాటు, తెలంగాణ పోరాట చరిత్రకు సంబంధించిన అంశాలను పాఠ్యపుస్తకాల్లో చేర్చుతామని స్పష్టం చేశారు.

# ఆర్మీ రెజిమెంట్‌లో ఆయుధాల చోరీ

## రంగంలోకి దిగిన మిలిటరీ ఇంటిలిజెన్స్

**హైదరాబాద్,సెప్టెంబర్ 2:** సికింద్రాబాద్ బొల్లారం ప్రాంతంలోని 20 మద్రాస్ ఆర్మీ రెజిమెంట్‌లో ఆయుధాల చోరీ ఘటనపై దర్యాప్తు ముమ్మరంగా కొనసాగుతోంది. ఆర్మీ అంతర్గత విచారణతో పాటు హైదరాబాద్ పోలీసులు దర్యాప్తు చేపట్టగా.. తాజాగా కేంద్ర మిలటరీ ఇంటెలిజెన్స్ కూడా రంగంలోకి దిగింది. ఆయుధాల చోరీ వెనుక బయటి వ్యక్తులతో పాటు లోపలి వ్యక్తుల ప్రమేయం ఉందా అనే కోణంలో విచారణ సాగుతోంది. ఆగస్టు 30 రాత్రి నుంచి 31వ తేదీ తెల్లవారుజాము మధ్య చోరీ జరిగినట్లు అధికారులు గుర్తించారు. ఆర్మరీలోని ఆయుధాల పె÷-టటెల తాళాలు పగులగొట్టి ఒక ఇన్సాస్ రైఫిల్, నాలుగు ఏకే-47లు, ఆరు పిస్టళ్లు సహా మొత్తం 12 ఆయుధాలను అపహరించినట్లు సమాచారం. వీటితో పాటు 21 మ్యాగజైన్లు, 1,912 రౌండ్ల తూటాలు, నైట్ విజన్ బైనాక్యులర్ కూడా చోరీకి గురైనట్లు తెలుస్తోంది. కట్టుదిట్ట మైన భద్రత ఉండే సైనిక స్థావరంలోకి ప్రవేశించి ఆయుధాగారాన్ని గుర్తించడం, తాళాలు పగులగొట్టి ఇంత పెద్ద మొత్తంలో ఆయుధాలు, మందుగుండు సామగ్రిని తరలించడం సాధారణ దొంగలకు సాధ్యం కాదని పోలీసులు అనుమానిస్తున్నారు. దీంతో ఇది 'ఇంటి దొంగల' పనే అయి ఉండొచ్చన్న కోణంలో మల్కాజిగిరి పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. సెక్యూరిటీ ఎ÷-లాన్, ఆయుధాల నిల్వ ప్రాంతాలపై అవగాహన ఉన్న వ్యక్తుల సహకారం ఉందా అనే అంశాన్ని పరిశీలిస్తున్నారు. దర్యాప్తులో భాగంగా సీసీటీవీ ఫుటేజీలను పరిశీలిస్తున్నారు. మిల్కా సింగ్ గ్రౌండ్ సమీపంలోని కెమెరాల్లో తెల్లవారుజామున 3.48 గంటలకు ఓ అనుమానాస్పద బైక్ కనిపించినట్లు సమాచారం. ఆ బైక్‌కు చోరీతో సంబంధం ఉందా అనే కోణంలో ఆరా తీస్తున్నారు. డాగ్ స్క్వాడ్ ఆధారంగా ఓ అనుమానితుడిని అదుపులోకి తీసుకున్నట్లు తెలుస్తోంది. రెజిమెంట్ ప్రహరీ సమీపంలో ఓ మ్యాగజైన్ కూడా లభించింది. ఇప్పటికే సుమారు 12 మంది అనుమానితులను పోలీసులు అదుపులోకి తీసుకుని విచారిస్తున్నట్లు సమాచారం. సిబ్బంది ప్రమేయం, సంఘవిద్రోహ శక్తుల కుట్ర తదితర కోణాల్లోనూ దర్యాప్తు కొనసాగుతోంది. ఆయుధాల రికవరీతో పాటు భద్రతా వైఫల్యాలపై ఆర్మీ అధికారులు విచారణ జరుపుతున్నారు.

# మరో పదిమంది నకిలీ వైద్యుల పట్టివేత

## వివిధ ప్రాంతాల్లో దాడి చేసి పట్టుకున్న పోలీసులు

**హైదరాబాద్,సెప్టెంబర్ 2:** అమాయక ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్న మరి కొందరు నకిలీ డాక్టర్లను పట్టుకున్నారు. అర్హత లేకపోయినా డాక్టర్ల అవతారమెత్తి క్లినిక్‌లు నడుపుతున్న 10 మంది ఫేక్ డాక్టర్లను పోలీసులు అరెస్ట్ చేశారు. సైబరాబాద్ స్పెషల్ ఆపరేషన్ టీమ్ వైద్య ఆరోగ్య శాఖ అధికారులు సంయుక్తంగా నిర్వహించిన ఈ మెరుపు దాడుల వివరాలను కుత్బుల్లాపూర్ జోన్ డీసీపీ కోటి రెడ్డి వెల్లడించారు. మేడ్చల్ - మల్కాజిగిరి, సంగారెడ్డి జిల్లాల పరిధిలోని పలు ప్రాంతాల్లో నకిలీ క్లినిక్‌ల దందా విచ్చలవిడిగా సాగుతోందన్న పక్కా సమాచారంతో పోలీసులు రంగంలోకి దిగారు. పేట్ బషీరాబాద్, మేడ్చల్, జగద్గిరిగుట్ట, సూరారం, పటాన్ చెరు, ఆర్‌సీ పురం తదితర పోలీసు స్టేషన్ల పరిధిలో ఏకకాలంలో దాడులు నిర్వహించి, నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్న 10 నకిలీ క్లినిక్‌లను సీజ్ చేశారు. కేవలం టెన్త్, ఇంటర్, బీకామ్ వంటి చదువులు మాత్రమే చదివిన ఈ కేటుగాళ్లు, ఎలాంటి కనీస మెడికల్ నాలెడ్జ్ లేదా గుర్తింపు పొందిన డిగ్రీలు లేకుండానే క్లినిక్‌లు తెరిచి ప్రాక్టీస్ చేస్తున్నారని విచారణలో తేలింది. ఎలాంటి అర్హత లేకున్నా క్లినిక్‌లలో ఏకంగా బెడ్లు ఏర్పాటు చేసి, అమాయక రోగులకు, చిన్నపిల్లలకు సైతం వైద్యం అందిస్తున్నట్లు అధికారులు గుర్తించారు. తీవ్రమైన ఆరోగ్య సమస్యలతో వచ్చే పేషెంట్లకు ఎడాపెడా సెలైన్లు, ఐవీ ఫ్లూయిడ్స్ ఎక్కిస్తూ ప్రాణాలపైకి తెస్తున్నారని పోలీసులు తెలిపారు. దాడుల సమయంలో ఈ క్లినిక్‌ల నుంచి పెద్ద ఎత్తున బీపీ మిషన్లు, స్టెతస్కోప్‌లు, గ్లూకోజ్ టెస్టింగ్ మిషన్లు, సిరంజీలతో పాటు భారీగా గడువు తీరిన ఔషధాలను అధికారులు స్వాధీనం చేసుకున్నారు. ఈ సందర్భంగా కుత్బుల్లాపూర్ జోన్ డీసీపీ కోటి రెడ్డి మాట్లాడుతూ.. నకిలీ డాక్టర్ల వల్ల రోగుల ప్రాణాలకు తీవ్రమైన ముప్పు ఉందన్నారు. ప్రజల ఆరోగ్యంతో ఆడుకునే వారిపై చట్టపరంగా అత్యంత కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రజలు చికిత్స కోసం వెళ్లే ముందు సదరు వైద్యులకు సరైన మెడికల్ సర్టిఫికేషన్లు, అర్హతలు ఉన్నాయో లేదో చూసుకోవాలని సూచించారు. మీ చుట్టుపక్కల ప్రాంతాల్లో ఎలాంటి అర్హత లేని వ్యక్తులు క్లినిక్‌లు నడుపుతున్నట్లు అనుమానం వస్తే వెంటనే స్థానిక పోలీసులకు గానీ, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారులకు గానీ సమాచారం అందించాలని విజ్ఞప్తి చేశారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని రంగాల్లో విఫలం

**ఎటు చూసినా విధ్వంసం, వికృతం**

**జలద్రోహం చేస్తున్న జలగల పాలన**

**అతిపెద్ద మోసం కాంగ్రెస్ మేనిఫెస్టో**

**భూములు నిషేధిత జాబితాలో పెట్టి 30శాతం కమిషన్లు**

**వెయ్యిరోజుల్లో 4.50లక్షల కోట్ల అప్పులు**

**రుణమాఫీ, పెన్షన్లు, ఉద్యోగాలు అన్నీ మోసపూరిత హామీలే**

**కాంగ్రెస్ ప్రభుత్వం వెయ్యిరోజుల పాలనపై బిఆర్ఎస్ ఛార్జ్‌షీట్**

**సీఎం రేవంత్ పాలనపై నిప్పులు కక్కిన కేటీఆర్**



**హైదరాబాద్,సెప్టెంబర్2 :** కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని రంగాల్లో విఫలమైందని భారత రాష్ట్ర సమితి కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం వెయ్యి రోజుల పాలనపై బీఆర్ఎస్ ఛార్జ్‌షీట్ విడుదల చేసింది. బుధవారం రాష్ట్రంలో సీఎం రేవంత్ రెడ్డి 1000 రోజుల దగా పాలనపై హరీశ్ రావుతో కలిసి తెలంగాణ భవన్‌లో షార్జిషీట్ విడుదల చేశారు. ఈ సందర్భంగా తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో కేటీఆర్ మాట్లాడారు. కాంగ్రెస్ పాలనలో ఎటు చూసినా విధ్వంసం, వికృతం. కాంగ్రెస్ వెయ్యి రోజుల పాలన కాదు.. ఇది పీడన. జలద్రోహం చేస్తున్న జలగల పాలన. ఈ శతాబ్దపు అతిపెద్ద మోసం కాంగ్రెస్ మేనిఫెస్టో. పేదల భూములు నిషేధిత జాబితాలో పెట్టి 30శాతం కమిషన్లు తీసుకుంటున్నారు. అభివృద్ధి పనులు చేయకున్నా.. రాష్ట్ర ప్రభుత్వం 4.50లక్షల కోట్ల అప్పులు చేసింది. కాంగ్రెస్ అసమర్థత ప్రొ మ్యాక్స్, అవినీతి అల్ట్రామ్యాక్స్, అరాచకం ఐమ్యాక్స్ అంటూ విమర్శలు గుప్పించారు. కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రాన్ని కుక్కలు చింపిన విస్తరిలా తయారుచేసింది. రూ.50వేల కోట్లు రుణమాఫీ చేస్తామని.. రూ.20వేల కోట్లు చేశారు. రుణమాఫీ చేస్తామని.. సీఎం రేవంత్‌రెడ్డి దేవుళ్ల మీద ఒట్టుపెట్టారు. మాఫీ చేయకుండానే.. 70శాతం మంది రైతులకు కుచ్చుటోపీ పెట్టారు. తెలంగాణను దేశానికే అన్నపూర్ణగా కేసీఆర్ మారిస్తే.. కాంగ్రెస్ నాశనం చేసింది. రాష్ట్రంలో దరిద్రం దండయాత్ర మొదలుపెట్టి వెయ్యి రోజులు అయింది. రాష్ట్ర సంపదను కొల్లగొట్టే విషయంలో సీఎం, మంత్రులు కొట్టుకుంటున్నారు. కాంగ్రెస్ పాలనలో ఢిల్లీకి మూటలు.. పదవుల కోసం కీచులాటలు తప్ప ఏం లేదు. రైతుబంధు బంద్ అయ్యింది.. రాహుల్ బంధు మొదలైంది. గోదావరి, కృష్ణా జలాల వాటాల్లో తెలంగాణకు అన్యాయం జరిగితే

మిమ్మల్ని వదిలిపెట్టం. కాళేశ్వరం మీద కక్షకట్టి.. రైతులను శిక్షిస్తున్నారు. మిస్ వరల్డ్ పోటీలు, మెస్సీ కోసం నిధులు భారీగా ఖర్చు చేస్తారు. కానీ, రైతులకు నీళ్లు ఇచ్చేందుకు మాత్రం డబ్బులు ఖర్చు పెట్టరు. కాంగ్రెస్ వచ్చిన ఏడాదిలోనే 2లక్షల ఉద్యోగాలు ఇస్తామని హామీ ఇచ్చారు. జాబ్ క్యాలెండర్ పేరిట.. జాబ్‌లెస్ క్యాలెండర్ ఇచ్చారు. ఢిల్లీలో రాహుల్ జెన్ జీని వెంటపెట్టుకొని.. ప్రజాస్వామ్యమని కొటేషన్లు చెబుతున్నారు. తెలంగాణలో మాత్రం నిరుద్యోగులపై దాడులు జరుగుతున్నాయని విమర్శించారు. మాజీ మంత్రులు హరీశ్‌రావు, సబితా ఇంద్రారెడ్డి, తలసాని శ్రీనివాస్ యాదవ్‌తో పాటు పలువురు సీనియర్ నేతలు సమావేశంలో పాల్గొన్నారు. ఎంగిలి విస్తరాకుల దగ్గర కుక్కలు కొట్టుకున్నట్లు.. రాష్ట్ర సంపాదన కోసం మంత్రులు, ముఖ్యమంత్రి తన్నుకున్నారు. ప్రజా పాలన కాదు వెయ్యి రోజుల శని పాలన అన్నారు. వెయ్యి రోజులుగా ప్రజలకు నరకం చూపిస్తున్నారు. ఆర్థిక, సామాజిక విధ్వంసం తప్ప చేసింది ఏమీ లేదన్నారు. ఈ శతాబ్దం అతి పెద్ద మోసం కాగ్రెంస్ మోనిఫెస్టో అని విమర్వచించరు. జల ద్రోహం చేస్తున్న జలగల పాలన అని ఆగ్రహం వ్యక్తం చేశారు. చంద్రబాబుకు చంచాగిరి చేస్తూ గురువుగారికి దక్షిణగా కృష్ణా, గోదావరి నీళ్లు ఇస్తున్నాడు. అందాల పోటీలకు పెట్టిన ఖర్చులో పదో వంతు ఖర్చు చేస్తే కాఫర్ డ్యాం కట్టి నీళ్లు ఇయ్యొచ్చని ఇంజిర్లు చెప్పారు. వారికి బెట్టు ట్రీట్‌మెంట్ ఉంటుందని భయపెట్టారన్నారు. ఎస్ఎల్‌బీసీ కుప్పకూల్చినా, చెక్కు డ్యాంలు కూలినా బీజేపీ, ఎన్‌డీఎస్‌ఏ నోరు తెరువదు. జీఆర్ఎంబీలో తెలంగాణ ప్రాజెక్టులు రద్దు చేయాలని ఎజెండా పెడితే పారిపోతున్నారని పేర్కొన్నారు. చంద్రబాబు మోచేయి నీళ్లు తాగే అధికారి ఆదిత్య నాద్ దాస్ ను సలహాదా రుగా పెడితే తెలంగాణకు నీళ్లు ఎలా వస్తాయని ప్రశ్నించారు. రాష్ట్రంలో రేవంత్ రెడ్డి, మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి భూములను కొల్లగొడుతున్నారు. రూ.50 వేల కోట్లతో రుణమాఫీ చేస్తామని రూ.20 కోట్లతో ముగించారని మండిపడ్డారు. నీళ్లు అడిగితే కోసి రక్తం చల్లమన్నారు. యూరియా అడిగిన రైతులపై లాఠీ చార్జి చేశారు. కాళేశ్వరంపై కక్ష రైతన్నకు శిక్ష, మోటర్లుకు మీటర్లు పెట్టారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రైతుబంధు బందు అయింది. రాహుల్ బంధ్ చాలయిందని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక నాలుగున్నర కోట్ల అప్పు చేశారు. రియల్ ఎస్టేట్ కుప్ప కూలింది. అన్ని వర్గాల ప్రజలు ఇబ్బంది పడుతున్నారని తెలిపారు. రాష్ట్రంలో ఇప్పుడున్నది అచ్చ కాంగ్రెస్ కాదు, పచ్చ కాంగ్రెస్ కాదు, లుచ్చ కాంగ్రెస్ అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఎద్దేవా చేశారు. తెలంగాణలో అసలైన కాంగ్రెస్ లేదని తెలంగాణ సమాజాం అనుకుంటుందన్నారు. మొదటి నుంచి వారికి కాకుండా మధ్యలో వచ్చిన వారికి అందలం ఎక్కించార న్నారు. పార్టీ కోసం పని చేసిన వారిని విస్మరించారన్నారు. ఆరు గ్యారంటీలు, 420 హామీలతో ప్రజలను మోసం చేశారని మండిపడ్డారు. ఈ శతాబ్దం అతి పెద్ద మోసం కాగ్రెంస్ మోనిఫెస్టో అని విమర్శించారు.

# కూకట్‌పల్లిలో భూముల ధరలకు రెక్కలు

## గరిష్ఠంగా రూ.2.70 లక్షలకు విక్రయం

**హైదరాబాద్,సెప్టెంబర్ 2:** హైదరాబాద్‌లోని కూకట్‌పల్లి హౌసింగ్ బోర్డులో హౌసింగ్ బోర్డు భూములకు భారీ డిమాండ్ వచ్చింది. కేపీహెచ్‌బీ 7వ ఫేజ్‌లో బుధవారం నిర్వహించిన బహిరంగ వేలంలో 16 ఎంఐజీ ఓపెన్ ప్లాట్లు రికార్డు ధరలకు అమ్ముడయ్యాయి. ఈ వేలంలో గజం భూమి గరిష్ఠంగా రూ.2.70 లక్షలకు విక్రయించడం హాట్‌టాపిక్‌గా మారింది. హైదరాబాద్‌లోని ప్రధాన ప్రాంతాల్లో భూముల ధరలు ఏ స్థాయిలో ఉన్నాయో ఈ వేలం మరోసారి స్పష్టం చేసింది. అధికారులు నిర్వహించిన ఈ బహిరంగ వేలంలో ఒక్కో గజానికి కనీస ధరను రూ.1.60 లక్షలుగా నిర్ణయించగా, వేలంలో పలువురు బిడ్డర్లు పోటీ పడటంతో ధరలు గణనీయంగా పెరిగాయి. అత్యధికంగా ఒక ఎ÷-లాట్ గజం రూ.2.70 లక్షలకు అమ్ముడైంది. మరో ఎ÷-లాట్ గజం రూ.2.36 లక్షలకు విక్రయించారు. అదేవిధంగా మరో రెండు ప్లాట్లు గజం రూ.2.06 లక్షల చొప్పున అమ్ముడయ్యాయి. వేలంలో మొత్తం 19 మంది బిడ్డర్లు ఉత్సాహంగా పాల్గొని ఎ÷-లాట్ల కోసం పోటీపడ్డారు. ఈ పోటీ కారణంగా హౌసింగ్ బోర్డు నిర్దేశిరచిన కనీస ధర కంటే అనేక ప్లాట్లు అధిక ధరలకు విక్రయమయ్యాయి. మొత్తం 16 ఎ÷-లాట్ల విక్రయం ద్వారా హౌసింగ్ బోర్డుకు రూ.47.14 కోట్ల ఆదాయం సమకూరింది. వేలంలో గజం సగటు ధర రూ.1.79 లక్షలుగా నమోదైంది. కేపీహెచ్‌బీ ప్లాట్లకు భారీ డిమాండ్ ఉన్నట్లు ఈ వేలం ద్వారా మరోసారి వెల్లడైందని అధికారులు చెప్పారు. హైదరాబాద్‌లో కీలకమైన ప్రాంతాల్లో అందుబాటులోని హౌసింగ్ బోర్డు భూములకు కొనుగోలుదారుల నుంచి మంచి స్పందన వస్తోందని తెలిపారు. భూముల ధరలు పెరుగుతున్న నేపథ్యంలో ప్రభుత్వ ఆధ్వర్యంలోని హౌసింగ్ బోర్డు ఎ÷-లాట్లకు కూడా పోటీ నెలకొంటోందని అన్నారు. వేలం పక్రియను పూర్తిగా పారదర్శకంగా నిర్వహించినట్లు హౌసింగ్ బోర్డు అధికారులు వెల్లడించారు. వేలం ద్వారా వచ్చిన ఆదాయం హౌసింగ్ బోర్డు ఆర్థిక వనరులను పెంచడంలో కీలకంగా మారనుందని తెలిపారు. కేపీహెచ్‌బీ వైస్ చైర్మన్ వీపీ గౌతం మాట్లాడుతూ.. కేపీహెచ్‌బీ ఎ÷-లాట్లకు భారీ డిమాండ్ ఉందని పేర్కొన్నారు.

# రేషన్ బియ్యం పంపిణీ గడువు పొడిగింపు

## మరో 5 రోజుల పాటు పొడిగిస్తూ నిర్ణయం

**హైదరాబాద్,సెప్టెంబర్ 2:** తెలంగాణలో రేషన్ కార్డుదారులకు రాష్ట్ర ప్రభుత్వం శుభవార్త చెప్పింది.ప్రజా పంపిణీ వ్యవస్థ (పీడీఎస్) ద్వారా అందిస్తున్న మూడు నెలల రేషన్ బియ్యం పంపిణీ గడువును మరో ఐదు రోజుల పాటుపొడిగించింది. దీంతో ఇప్పటివరకు ఆగస్టు, సెప్టెంబర్, అక్టోబర్ నెలలకు సంబంధించిన బియ్యం కోటాను తీసుకోలేకపోయిన అర్హులైన లబ్ధిదారులకు మరికొంత సమయం లభించింది. తాజా నిర్ణయం ప్రకారం సెప్టెంబర్ 5వ తేదీ సాయంత్రం వరకు రేషన్ దుకాణాల్లో బియ్యం పంపిణీ కొనసాగనుంది. వర్షాభావ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని తెలంగాణ ప్రభుత్వం ఆగస్టు, సెప్టెంబర్, అక్టోబర్ నెలలకు సంబంధించిన రేషన్ బియ్యం కోటాను ఒకేసారి పంపిణీ చేయాలని నిర్ణయించింది. ఈ ప్రక్రియ ఆగస్ట్ 1వ తేదీన ప్రారంభమైంది. తొలుత ఆగస్ట్ 31వ తేదీ వరకు మాత్రమే బియ్యం పంపిణీ చేయాలని అధికారులు షెడ్యూల్ రూపొందించారు. ఒకేసారి 3 నెలల కోటా పంపిణీ చేయడంతో రాష్ట్రవ్యాప్తంగా రేషన్ దుకాణాల వద్ద లబ్ధిదారుల రద్దీ పెరిగింది. దీంతో కొందరు కార్డుదారులు తమకు కేటాయించిన కోటాను నిర్ణీత సమయంలో తీసుకోలేకపోయారు. మరోవైపు.. రాఖీ పౌర్ణమి సందర్భంగా పలువురు ప్రజలు తమ సొంతూళ్లకు వెళ్లారు. దీంతో రేషన్ దుకాణాలకు వెళ్లి బియ్యం తీసుకునే అవకాశం చాలామందికి లేకుండా పోయింది. చివరి రోజుల్లో రేషన్ షాపుల వద్ద రద్దీ కూడా పెరగడంతో పంపిణీ ప్రక్రియ పూర్తిస్థాయిలో జరగలేదు. ఈ పరిస్థితులను పరిగణనలోకి తీసుకున్న పౌరసరఫరాల శాఖ.. అర్హులైన ఏ ఒక్క లబ్ధిదారుడు కూడా మూడు నెలల బియ్యం కోటాను కోల్పోకూడదనే ఉద్దేశంతో గడువును పొడిగించింది. తాజాగా పౌర సరఫరాల శాఖ తీసుకున్న నిర్ణయం ప్రకారం సెప్టెంబర్ 5వ తేదీ సాయంత్రం వరకు రేషన్ దుకాణాల్లో 3 నెలల బియ్యం కోటాను తీసుకునే అవకాశం ఉంటుంది. ఇప్పటివరకు రేషన్ సరుకులు తీసుకోని అర్హులైన కార్డుదారులు ఈ అదనపు గడువును సద్వినియోగం చేసుకోవాలని అధికారులు సూచిస్తున్నారు. గడువు ముగిసిన తర్వాత బియ్యం పంపిణీపై మరింత అవకాశం ఉండకపోవచ్చని అధికారులు స్పష్టం చేస్తున్నారు. అందువల్ల ఇంకా కోటా తీసుకోని లబ్ధిదారులు ఆలస్యం చేయకుండా సమీప రేషన్ దుకాణానికి వెళ్లి తమకు కేటాయించిన బియ్యాన్ని తీసుకోవాలని సూచించారు. 3 నెలల కోటాను ఒకేసారి పంపిణీ చేయడం వల్ల ఏర్పడిన రద్దీ, పండుగ కారణంగా లబ్ధిదారులు అందుబాటులో లేకపోవడం వంటి అంశాలను పరిగణనలోకి తీసుకుని ప్రభుత్వం గడువు పొడిగించడం రేషన్ కార్డుదారులకు ప్రయోజనకరంగా మారింది. దీంతో రేషన్ బియ్యం తీసుకోలేని వారికి మరో అవకాశం లభించింది.....

# కష్టాలను తీర్చడానికే నిరంతరం కృషి చేశాం

## రాష్ట్రంలో తీవ్ర ఆర్థిక సంక్షోభం ఉన్న అభివృద్ధి వైపుకు

## అప్పుల భారం ఉన్నప్పటికీ ముందుకు వెళుతున్నాం

## వెయ్యి రోజుల పాలన మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి



**హైదరాబాద్,సెప్టెంబర్ 2 :** తెలంగాణలోని కాంగ్రెస్ ప్రభుత్వం వెయ్యి రోజుల పాలనను పూర్తి చేసుకుంది. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ... తమ ప్రజా పాలనలో సామాన్యుల కష్టాలను తీర్చడానికే నిరంతరం కృషి చేశామని అన్నారు. రాష్ట్రంలో తీవ్ర ఆర్థిక సంక్షోభం, గత ప్రభుత్వ అప్పుల భారం ఉన్నప్పటికీ, ఏ ఒక్క సంక్షేమ పథకాన్ని ఆపకుండా ప్రజల అవసరాలకు అనుగుణంగా పాలన కొనసాగిస్తున్నామని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ నేతలపై మంత్రి పొంగులేటి తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. గతంలో కేసీఆర్ 'వరి వేస్తే ఉరే' అన్నారని, కానీ తమ ప్రభుత్వం రాగానే వరి సాగుకు మద్దతుగా రూ.500 బోనస్ అందిస్తూ, వరి ఉత్పత్తిలో తెలంగాణను దేశంలోనే ప్రథమ స్థానంలో నిలిపామని గుర్తుచేశారు. రైతు సంక్షేమానికై ఇప్పటికే రూ.1.76 లక్షల కోట్లు ఖర్చు చేశామని తెలిపారు. బీఆర్ఎస్ హయాంలో గ్రూప్-1 ప్రశ్నాపత్రాలను అమ్ముకున్నారని ఆరోపించారు. గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన రూ.8.21 లక్షల కోట్లకు పైగా అప్పులు, నిలిచిపోయిన బకాయిలు, సర్పంచ్‌ల బకాయిలతో పాటు కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ నిధులను కూడా తమ ప్రభుత్వమే చెల్లిస్తోందని పేర్కొన్నారు. కేసీఆర్ పదేళ్ల పాలనలో పేదలకు రేషన్ కార్డులు కూడా ఇవ్వలేదని, కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన రెండేళ్లలోనే కొత్తగా 15 లక్షల రేషన్ కార్డులు మంజూరు చేసిందని తెలిపారు. అతి త్వరలోనే మరో 3 లక్షల మందికి కొత్తగా వితంతు, వృద్ధాప్య పింఛన్లు అందజేయబోతున్నామని ప్రకటించారు. కేటీఆర్ హద్దులు మీరి, కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీని ఉద్దేశించి సంస్కారహీనంగా మాట్లాడితే ప్రజలు ఎట్టి పరిస్థితుల్లోనూ క్షమించరని హెచ్చరించారు. బీఆర్ఎస్ నేతలు ధరణి పేరుతో కొల్లగొట్టిన భూములు, ఆస్తులపై విచారణ జరుగుతోందని, 22ఏ భూములపై అసెంబ్లీలో చర్చకు రావాలని సవాల్ విసిరారు. నిజమైన ప్రతిపక్ష హోదాకు కేసీఆర్ పూర్తిగా అనర్హుడని విమర్శించారు.

# పశ్చిమాసియాలో మళ్లీ ఉద్రిక్తతలు

**మరింత ముదురుతున్న యుద్ధ వాతావరణం**

**అమెరికా, ఇరాన్‌ల మధ్య పరస్పర దాడులు**

**పెళ్లి వేడుకపై అమెరికా క్షిపణి దాడి**

**ఐదుగురు మృతి, 50 మందికి గాయాలు**

**ప్రతీకార దాడులకు దిగిన ఇరాన్ సైన్యం**

**ప్రతీకారం తీర్చుకుంటాం..**

**అమెరికాకు ఇరాన్ స్ట్రాంగ్ వార్నింగ్!**



**టెహ్రాన్ :** పశ్చిమాసియాలో మళ్లీ ఉద్రిక్తతలు మొదలయ్యాయి. అమెరికా దాడులతో మళ్లీ అనిశ్చితి ఏర్పడింది. మంగళవారం రాత్రి అమెరికా దాడులు చేయడంతో ఇరాన్ కూడా ప్రతీకార దాడులకు దిగింది. ఇందుకు సంబంధించి ఇరాన్ మీడియాలో పలు కథనాలు వెలువడ్డాయి. ఇరాక్, జోర్డాన్‌పై ఇరాన్ ప్రత్యేక సైనిక దళం ఐఆర్‌జీసీ దాడి చేసింది. కువైత్, బహ్రెయిన్‌లో కూడా పేలుళ్లు సంభవించాయి. సిరిక్ ప్రాంతంలో అమెరికా దాడి వల్ల ఓ పెళ్లింట విషాదం సంభవించిందని ఇరాన్ మీడియా పేర్కొంది. ఓ చిన్నారి సహా నలుగురు మృతి చెందారని, 50 మంది గాయపడ్డారని తెలిపింది. ఈ ఉదంతంపై ఇరాన్ సుప్రీం లీడర్ మండిపడ్డారు. యూఎస్‌కు తీవ్ర హెచ్చరికలు జారీ చేశారు. యూఎస్‌కు తమ సైన్యం మర్చిపోలేని గుణపాఠం చెబుతుందని ఐఆర్‌జీసీ ప్రతినిధి హుస్సేన్ మొహబీ పేర్కొన్నారు. ఈ దాడులు ఎందుకు చేశామా? అని చింతించేలా చేస్తామని హెచ్చరించారు. అయితే, హోర్ముజ్‌లో కమర్షియల్ నౌకలపై ఇరాన్ దాడి చేసే ప్రయత్నం చేయడంతోనే తాము దాడులు చేయాల్సి వచ్చిందని యూఎస్ సెంట్రల్ కమాండ్ తెలిపింది. మంగళవారం అర్ధరాత్రి నుంచి బుధవారం తెల్లవారుజాము వరకూ దాడులు కొనసాగాయని పేర్కొంది. ఇక తమ భూభాగం వైపు వస్తున్న 13 బాలిస్టిక్ మిసైల్స్‌ను మార్గమధ్యంలోనే ధ్వంసం చేశామని జోర్డాన్ మిలిటరీ పేర్కొంది. మరో మూడు మిసైల్స్ నిర్మానుష్య ప్రాంతంలో కూలిపోయాయని తెలిపింది. ఇరాన్ దాడుల వల్ల ఎలాంటి ప్రాణనష్టం జరగలేదని చెప్పింది. బుధవారం ఉదయం ఇరాన్ ప్రయోగించిన పలు మిసైల్స్‌ను అడ్డుకున్నామని మరో ప్రకటనలో కువైట్ తెలిపింది. బహ్రెయిన్‌లో కూడా పేలుళ్లు సంభవించినట్టు తెలిసింది. అమెరికా దాడుల్లో చిన్నారి మరణించినట్టు ఇరాన్ మీడియాలో వార్తలు రావడంపై యూఎస్ సెంట్‌కామ్ ప్రతినిధి స్పందించారు. ఇరాన్ దళాల లాగా తాము సామాన్య పౌరులను ఏనాడు టా÷-గ్గ÷ట్ చేయలేదని స్పష్టం చేశారు. దక్షిణ ఇరాన్‌లోని సిరిక్ కౌంటీలో ఉన్న కుహెస్తక్ నగరంలో ఘోరం జరిగింది. ఒక నివాస గృహంలో జరుగుతున్న పెళ్లి వేడుకపై అమెరికా సేనలు క్షిపణితో దాడి చేశాయి. ఈ భయంకరమైన దాడిలో ఒక చిన్నారి సహా ఐదుగురు ప్రాణాలు కోల్పోయారని, 50 మందికి పైగా తీవ్రంగా గాయపడ్డారని ఇరాన్ రెడ్ క్రెసెంట్ ప్రకటించింది. ఈ దారుణ ఘటనపై ఇరాన్ తీవ్రస్థాయిలో మండిపడింది. ఇదొక అత్యంత క్రూరమైన నేరమని అభివర్ణించింది. అమెరికా చేసిన ఈ దారుణ కాండకు కచ్చితంగా ప్రతీకారం తీర్చుకుంటామని ఇరాన్ విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ ప్రతినిధి ఇస్మాయిల్ బఘాయీ సోషల్ మీడియా వేదికగా హెచ్చరించారు. అమాయకులైన పౌరులపై జరుగుతున్న ఈ దాడులను చూస్తూ అంతర్జాతీయ సమాజం మౌనం వహించడం అత్యంత ప్రమాదకరమని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. మౌనంగా ఉన్న దేశాలు రేపు తమ వంతు వచ్చినప్పుడు తీవ్ర పరిణామాలు ఎదుర్కోక తప్పదని బఘాయీ తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. ళ్లి జరుగుతున్న ఇల్లు అమెరికా క్షిపణి శకలాలు తగలడంతో పూర్తిగా ధ్వంసమైంది. ఈ ఘటనకు సంబంధించిన దృశ్యాలను ఇరాన్ ప్రభుత్వ మీడియా విడుదల చేసింది. ఇల్లంతా శిథిలాల మయంగా మారిన ఆ వీడియోలు అందరినీ కలచివేస్తున్నాయి. అయితే సిరిక్ కౌంటీలో ఏ లక్ష్యాన్ని ఛేదించేందుకు అమెరికా ఈ దాడి చేసిందనే విషయంపై ఇంకా స్పష్టత రాలేదు. పెళ్లి వేడుకపై జరిగిన ఈ దాడికి సంబంధించి అమెరికా ప్రభుత్వం గానీ, సైన్యం గానీ ఇప్పటివరకు ఎలాంటి అధికారిక ప్రకటన చేయలేదు. అమాయకుల ప్రాణాలు తీసిన అమెరికాపై ఇరాన్ ఇప్పటికే ప్రతీకార దాడులు ప్రారంభించింది. జోర్డాన్, కువైట్, బహ్రెయిన్, ఇరాక్ దేశాల్లో ఉన్న అమెరికా అనుబంధ సైనిక స్థావరాలే లక్ష్యంగా ఇరాన్ బలగాలు క్షిపణులు, డ్రోన్లతో విరుచుకుపడ్డాయి. హోర్ముజ్ జలసంధి సమీపంలో, దక్షిణ ఇరాన్ పరిసరాల్లో భారీ పేలుళ్లు సంభవించినట్లు స్థానిక మీడియా వెల్లడించింది. కొన్ని నెలలుగా అమెరికా, ఇరాన్ మధ్య పచ్చగడ్డి వేస్తే భగ్గుమనే పరిస్థితులు నెలకొన్నాయి. ఇరు దేశాల మధ్య నెలకొన్న తాజా పరిస్థితులు పశ్చిమాసియాలో మరింత ఉద్రిక్తతలకు దారితీస్తున్నాయి. అమెరికా దాడులకు ఎట్టి పరిస్థితుల్లోనూ దీటుగా బదులిస్తామని ఇరాన్ పదేపదే హెచ్చరిస్తోంది. మరోవైపు ఇరాన్ గనక మరిన్ని దాడులకు పాల్పడితే తీవ్రమైన సైనిక చర్యలు తప్పవని వాషింగ్టన్ కౌంటర్ వార్నింగ్ ఇస్తోంది. ఈ పరిణామాలు భవిష్యత్తులో పెను యుద్ధానికి దారితీసే అవకాశాలు ఉన్నాయని అంతర్జాతీయ నిపుణులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

# అంతుచిక్కని ప్రకృతి విలయం

**1127కి చేరిన వరద మృతుల సంఖ్య**

**4858 మంది కోసం ఇంకా గాలింపు**

**డీఎన్ఏ టెస్టుల ద్వారా శవాల గుర్తింపు**



**న్యూఢిల్లీ :** ప్రళయంలా విరుచుకుపడిన వరదలతో నేపాల్‌లో మరణమృదంగం కొనసాగుతోంది. ఊహించని విధంగా సంభవించిన ప్రకృతి విలయానికి అక్కడి ప్రజలు వేల సంఖ్యలో ప్రాణాలు వదిలారు. తాజా లెక్కల ప్రకారం వరద మృతుల సంఖ్య 1127కి చేరిందని అక్కడి అధికారిక వర్గాలు వెల్లడించాయి. ఇంంప్పటి వరకూ ఆచూకి దొరకని వారి సంఖ్య కూడా సుమారు 5 వేల మందిపైగా ఉంటుందని అంచనా వేశారు.నేపాల్ వరదల్లో ఒక్క చిత్వాన్ జిల్లాలోనే అత్యధికంగా అంటే 348 మంది మృతదేహాలను వెలికితీశారు సహాయక బృందాలు. వారితో పాటు మరో 6,541 మందిని ప్రాణాలతో కాపాడి సురక్షిత ప్రదేశాలకు తరలించాయి రెస్క్యూ టీమ్స్. నేపాల్‌లో వరదలతో ఏర్పడిన విధ్వంసానికి సంబంధించిన చేదుజ్ఞాపకాలు ఒక్కొక్కటిగా బయటపడుతున్నాయి. మొదట వెయ్యి మంది వరకు గల్లంతైనట్లుగా భావించిన అధికారులు ..ఇప్పుడు వరదల్లో చిక్కుకొని, గల్లంతైన వారిలో చనిపోయిన వారి సంఖ్యే 12 వందలకు చేరుకుంటోంది. 1127 మంది చనిపోయినట్లుగా నేపాల్ పోలీస్ వర్గాలు అధికారికంగా ప్రకటించాయి. ఇక వరదల్లో గల్లంతై, బురదల్లో చిక్కుకుపోయిన వాళ్ల సంఖ్య కూడా 4858 మంది వరకు ఉన్నారని అక్కడి జనాభా లెక్కల ప్రకారం తెలుస్తోంది. మరీ ముఖ్యంగా చిత్వాన్ జిల్లాలోనే అత్యధిక సంఖ్యలో మృతదేహాలను వెలికి తీశారు. గత వారం రోజులకుపైగా కొనసాగుతున్న సహాయకచర్యల్లో భాగంగా ఇప్పటి వరకు 348 మృతదేహాలను వెలికితీశారు. నవల్‌పరాసి ఈస్ట్‌లో 217, నవల్‌పరాసి వెస్ట్‌లో 190, నువాకోట్‌లో 155 మంది ప్రాణాలు కోల్పోయారు. ధాడింగ్, గోర్ఖా, రసువా, తనాహుల జిల్లాల్లో కూడా చనిపోయిన వారి సంఖ్యలో వందల్లోనే ఉంటుందని అధికారులు భావిస్తున్నారు. ఇక నేపాల్ వరదల్లో చిక్కుకున్న వారు, గల్లంతైన వారితో పాటు తీవ్రంగా గాయాలపాలైన వాళ్ల కోసం కోసం రెస్క్యూ బృందాలు విస్తృతంగా శ్రమిస్తున్నాయి. 7,912 మంది పోలీసు సిబ్బంది వరదలు సంభవించిన 4 జిల్లాల్లో 6,541 మందిని రెస్క్యూ టీమ్‌లు సురక్షితంగా రక్షించాయి. ఇప్పటివరకు లభ్యమైన మృతదేహాల్లో కేవలం 95 మృతదేహాలను మాత్రమే కుటుంబ సభ్యులు గుర్తించి తీసుకెళ్లారని నేపాల్ ప్రధాని బాలెన్ షా తెలిపారు. గుర్తుపట్టలేని విధంగా ఉన్న శవాలకు డీఎన్ఏ నమూనాలు సేకరించి భద్రపరుస్తున్నట్లు పేర్కొన్నారు. నేపాల్‌లో సంభవించిన వరదలు ఆకస్మిక వరదలు మాత్రమే కాదని రాకాసి వరదలుగా చూస్తున్నారు అక్కడి ప్రజలు.

## ఆపత్కాలంలో వెన్నంటి నిలిచిన మిత్రదేశం

**భారత్‌కు నేపాల్ ప్రధాని బాలేన్ షా కృతజ్ఞతలు!**

నేపాల్‌లో సంభవించిన భయంకర వరద విపత్తు సమయంలో తక్షణమే స్పందించి అండగా నిలిచినందుకు భారత ప్రభుత్వానికి, ప్రధాని నరేంద్ర మోదీకి నేపాల్ ప్రధానమంత్రి బాలేన్ షా హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు. నేపాల్ పార్లమెంట్‌లో ప్రసంగించిన ఆయన, ప్రకృతి ప్రకోపంతో దేశం అతలాకుతలమైన కష్టకాలంలో భారత్ నిజమైన ఆపద్బాంధవుడిలా ఆదుకుందని కొనియాడారు. సహాయక చర్యల కోసం ప్రత్యేక రెస్క్యూ బృందాలు, అత్యవసర ఔషధాలు, ఆహార సామగ్రిని సరిహద్దుల గుండా యుద్ధప్రాతిపదికన పంపి వేలాది మంది ప్రాణాలను కాపాడటంలో భారత్ కీలక పాత్ర పోషించిందని ప్రశంసించారు. ఆపదలో నిస్వార్థంగా ఆదుకున్న భారతదేశాన్ని నేపాల్ ప్రజలు ఎన్నటికీ మ-రచిపోలేరని ఆయన భావోద్వేగంగా పేర్కొన్నారు. భవిష్యత్తులో భారత్‌తో ద్వైపాక్షిక సంబంధాలను సరికొత్త శిఖరాలకు తీసుకెళ్లేందుకు, వ్యూహాత్మక బంధాన్ని మరింత బలోపేతం చేసుకునేందుకు తమ ప్రభుత్వం అత్యున్నత ప్రాధాన్యత ఇస్తుందని ప్రధాని బాలేన్ షా స్పష్టం చేశారు. నేపాల్ చరిత్రలోనే కనివినీ ఎరుగని రీతిలో వచ్చిన ఆకస్మిక వరదలు అపార ప్రాణ, ఆస్తి నష్టాన్ని మిగిల్చాయి. నదులు ఉప్పొంగి గ్రామాలు తుడిచిపెట్టుకుపోవడంతో సహాయక చర్యలు చేపట్టడం స్థానిక యంత్రాంగానికి పెను సవాలుగా మారింది. ఆ సమయంలో భారత జాతీయ విపత్తు ప్రతిస్పందన దళాలు), భారత సైన్యానికి చెందిన ప్రత్యేక విమానాలు రంగంలోకి దిగాయి. మారుమూల ప్రాంతాల్లో చిక్కుకుపోయిన బాధితులను సురక్షిత ప్రాంతాలకు తరలించడంలో భారత బలగాలు విశేష సేవలందించాయని నేపాల్ ప్రధాని సభలో వివరించారు.విపత్తుల నిర్వహణలో రెండు దేశాల పరస్పర సహకారం ఎంతో ప్రాముఖ్యమైనదని బాలేన్ షా ఉద్ఘాటించారు. హిమాలయ పర్వత ప్రాంతాల్లో వాతావరణ మార్పుల ముప్పును ఉమ్మడిగా ఎదుర్కొనేందుకు సరిహద్దు దేశాల మధ్య నిరంతర సమన్వయం అవసరమని సూచించారు. నదుల నీటి ప్రవాహాల పర్యవేక్షణ, ఉపగ్రహ ఆధారిత ముందస్తు హెచ్చరికల వ్యవస్థల ఏర్పాటులో భారత సాంకేతిక నైపుణ్యం నేపాల్‌కు ఎంతగానో దోహదపడుతుందని ఆయన తెలిపారు. కేవలం సహాయక చర్యలకే కాకుండా, త్వరలో చేపట్టబోయే పునర్నిర్మాణ పనుల్లో కూడా భారత్ సహకారాన్ని కోరతామని నేపాల్ ప్రధాని పేర్కొన్నారు. ప్రాంతీయ శాంతి, ఇరు దేశాల ప్రజల శ్రేయస్సు కోసం ప్రధాని మోదీతో కలిసి పనిచేయడానికి తాము ఎల్లప్పుడూ సిద్ధంగా ఉన్నామని బాలేన్ షా పునరుద్ఘాటించారు.

## నేపాల్‌లో మళ్లీ వర్షాలు

**ఉప్పొంగుతున్న మూడు ప్రధాన నదులు**

**ఖాట్మాండ్ :** నేపాల్‌కు మరోసారి వరద ముప్పు పొంచి ఉంది. దేశంలోని వివిధ ప్రాంతాల్లో కురిసిన వర్షాల కారణంగా మూడు ప్రధాన నదులలో నీటి మట్టాలు డేంజర్ మార్క్‌ను దాటాయి. నేపాల్ వరద అంచనా విభాగం వెల్లడించిన వివరాల ప్రకారం.. బుధవారం ఉదయం 6 గంటల సమయంలో సున్ కోషి, బుధి గండకి, మహాకాళి నదులలో నీటి మట్టాలు హెచ్చరిక స్థాయిని దాటి ప్రవహిస్తున్నాయి. దీంతో మధ్య, పశ్చిమ, తూర్పు ప్రాంతాల ప్రజలకు అధికారులు వరద హెచ్చరికలు జారీ చేశారు. లామ్‌జంగ్ జిల్లాలోని మార్స్యాంగ్డి నదిలో కూడా నీటి మట్టం మంగళవారం అర్ధరాత్రి డేంజర్ మార్క్ దాటిందని అధికారులు వెల్లడించారు. ముంపు గ్రామాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని నేషనల్ డిజాస్టర్ రిస్క్ రిడక్షన్ అండ్ మేనేజ్‌మెంట్ అథారిటీ సూచించింది. దేశంలోని అనేక ప్రాంతాల్లో నిరంతరం వర్షాలు కురుస్తుండడంతో సహాయక చర్యలకు ఆటంకం కలుగుతోంది. బుధవారం నాటికి నేపాల్, టిబెట్‌లలో కలిపి మరణాల సంఖ్య 1,130కి పెరిగింది. ఇప్పటి వరకు 1,113 మృతదేహాలకు పోస్ట్‌మార్టం.. చట్టపరమైన గుర్తింపు ప్రక్రియలు పూర్తయ్యాయని అధికారులు వెల్లడించారు. 95 మృతదేహాలను బంధువులకు అప్పగించామన్నారు. గుర్తింపులేని 911 మృతదేహాల వివరాలను వెబ్‌సైట్‌లో అప్‌లోడ్ చేశామన్నారు. ఇప్పటి వరకు 6,541 మందిని రక్షించగా..4,858 మంది గల్లంతయ్యారు. 7,912 మంది సిబ్బంది గాలింపు చర్యల్లో పాల్గొంటున్నారు.

## రాష్ట్రపతితో నితిన్ నబిన్ భేటీ

**న్యూఢిల్లీ :** రాష్ట్రపతి ద్రౌపది ముర్ముతో బీజేపీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నబిన్ భేటీ అయ్యారు. రాష్ట్రపతి భవన్‌లో జరిగిన ఈ సమావేశంలో పలు కీలక అంశాలపై ఇరువురు చర్చించినట్లు సమాచారం. ఇటీవల బీజేపీ జాతీయ అధ్యక్షుడిగా బాధ్యతలు స్వీకరించిన నితిన్ నబిన్ మర్యాద పూర్వకంగా రాష్ట్రపతిని కలిసినట్లు తెలుస్తోంది. ఇందుకు సంబంధించిన ఫొటోలను నితిన్ నబిన్ సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు. ఈరోజు నేను గౌరవనీయ రాష్ట్రపతి శ్రీమతి ద్రౌపది ముర్ము గారిని మర్యాదపూర్వకంగా కలిశాను. యన సౌమ్య స్వభావం, దేశానికి చేసిన అచంచలమైన సేవ మనకు ఎంతో నేర్పుతాయి. ఆయన మార్గదర్శనం మన దేశం, సమాజం యొక్క ఉన్నతి కోసం అవిశ్రాంతంగా పనిచేయడానికి మనకు నూతన శక్తిని, స్ఫూర్తిని ఇస్తుంది.' అని నితిన్ నబిన్ రాసుకొచ్చారు.

## అయోధ్య రామాలయ ట్రస్ట్ సీఈఓగా జితేంద్ర మిశ్రా

**ఎయిర్ మార్షల్‌గా విశేష సేవలు అందించిన అనుభవం**

**అయోధ్య :** అయోధ్య రామాలయ ట్రస్ట్ సీఈఓగా ఎయిర్ మార్షల్ జితేంద్ర మిశ్రా ఎంపికయ్యారు. ఈ మేరకు జన్మభూమి ట్రస్ట్ కమిటీ నిర్ణయం తీసుకుంది. 5,585 దరఖాస్తులను పరిశీలించిన కమిటీ.. 39 ఏళ్లపాటు ఎయిర్‌ఫోర్స్‌లో సేవలందించిన జితేంద్ర మిశ్రాను ఆలయ ట్రస్ట్ సీఈఓగా నియమిస్తున్నట్టు ప్రకటించింది. భారత వైమానిక దళానికి సంబంధించిన ఎన్నో ఆపరేషన్లలో కీలకంగా పని చేసిన మిశ్రా.. గతేడాది జరిగిన ఆపరేషన్ సిందూర్ సమయంలో వెస్టర్న్ కమాండర్‌గా సేవలందించారు. 2026 ఏప్రిల్లో ఆయన ఎయిర్‌ఫోర్స్ కమాండర్‌గా రిటైరయ్యారు. ఆపరేషన్ సిందూర్‌లో తన కృషికి గుర్తింపుగా రాష్ట్రపతి ద్రౌపది ముర్ము చేతుల మీదుగా సర్వోత్తమ యుద్ధ సేవ మెడల్‌ను కూడా అందుకున్నారు. రామాలయ ట్రస్ట్‌లో ముగ్గురు కొత్త సభ్యులను కూడా కమిటీ నియమించింది. మదన్ మోహన్ పాండే, మహేశ్ భగచంద్కా, నిర్మలా యాదవ్‌లను సభ్యులుగా ఎంపిక చేసింది. కొన్ని నెలల క్రితం అయోధ్య రామాలయ విరాళాల్లో దుర్వినియోగం జరిగిన విషయం తెలిసిందే. అందుకే ట్రస్ట్ ప్రక్షాళన దిశగా ఈ మేరకు మార్పులు అనివార్యమయ్యాయి. రాములోరి నిధులు కాజేసిన కేసులో ఎనిమిది మంది ఇప్పటికే అరెస్టయ్యారు. దీంతో అప్పటి జనరల్ సెక్రటరీ చంపత్ రాయ్ తన పదవికి రాజీనామా చేశారు. ఈ వ్యవహారంతో ఒక్కసారిగా దేశంలో దుమారం రేగిన సంగతి తెలిసిందే.

## ఉబర్‌లో 3,300 మంది ఉద్యోగుల తొలగింపు

**కంపెనీ పునర్వ్యవస్థీకరణే కారణమన్న సీఈవో.. 30 వేలకు పడిపోనున్న ఉద్యోగుల సంఖ్య**

**న్యూఢిల్లీ :** ప్రముఖ అంతర్జాతీయ క్యాబ్ సేవల దిగ్గజం 'ఉబర్ టెక్నాలజీస్' తన ఉద్యోగులకు భారీ షాక్ ఇచ్చింది. సంస్థ పునర్వ్యవస్థీకరణలో భాగంగా ప్రపంచవ్యాప్తంగా సుమారు 3,300 మంది సిబ్బందిని తొలగిస్తున్నట్లు ప్రకటించింది. ఇది కంపెనీ మొత్తం ఉద్యోగుల్లో దాదాపు 10 శాతానికి సమానం. ఈ మేరకు సంస్థ సీఈవో దారా ఖోస్రోషాహి ఉద్యోగులకు ఈ-మెయిల్ ద్వారా అధికారిక సమాచారం అందించారు. సంస్థలో నిర్వహణ స్థాయిలను తగ్గించి, పనితీరును మరింత మెరుగుపరిచేందుకు ఈ కఠిన నిర్ణయం తీసుకున్నట్లు సీఈవో వెల్లడించారు. ఇటీవలి కాలంలో అనవసరమైన విభాగాలు, అదనపు మేనేజ్‌మెంట్ స్థాయిలు పెరిగాయని, ప్రస్తుత పరిస్థితుల్లో వాటి అవసరం లేదని ఆయన స్పష్టం చేశారు. రైడ్ షేరింగ్, డెలివరీ, రోబోట్యాక్సీ వంటి కీలక వ్యాపార విభాగాల్లో పెట్టుబడులను సమీక్షించనున్నట్లు వివరించారు. ఈ లేఆఫ్‌ల ప్రభావం 20 శాతం మంది మేనేజర్లతో పాటు, ఇతర స్థాయిల సిబ్బందిపై కూడా ఉంటుందని కంపెనీ పేర్కొంది. ఉద్యోగుల తొలగింపుతో పాటు, ఉబర్ తన రిమోట్ వర్క్ విధానానికి దాదాపు స్వస్తి పలికింది. భవిష్యత్తులో కేవలం ఒక శాతం మంది ఉద్యోగులకు మాత్రమే ఇంటి నుండి పనిచేసే అనుమతి ఉంటుందని, మిగిలిన వారంతా తప్పనిసరిగా కార్యాలయాల నుంచే విధులు నిర్వహించాలని ఆదేశించింది. ఈ లేఆఫ్‌ల అనంతరం ఉబర్ మొత్తం ఉద్యోగుల సంఖ్య 30 వేలకు పరిమితం కానుంది. తద్వారా సంస్థ సిబ్బంది సంఖ్య తిరిగి 2021 నాటి స్థాయికి చేరుకోనుంది.

## 373 పాయింట్లు పతనమైన సెన్సెక్స్

**141.35 పాయింట్లు తగ్గిన నిఫ్టీ**

**న్యూఢిల్లీ:** దేశీయ స్టాక్ మార్కెట్లు వరుసగా మూడో సెషన్‌లోనూ నష్టాలతో ముగిశాయి. అంతర్జాతీయంగా చమురు ధరలు పెరగడం, బాండ్ ఈల్డ్స్ ఎగబాకడంతో ద్రవ్యోల్బణంపై ఆందోళనలు పెరిగాయి. దీంతో ఇన్వెస్టర్లలో రిస్క్ తీసుకునే ఆసక్తి తగ్గింది. బుధవారం ట్రేడింగ్ ముగిసే సమయానికి సెన్సెక్స్ 373.93 పాయింట్లు నష్టపోయి 76,570.35 వద్ద స్థిరపడింది. నిఫ్టీ 141.35 పాయింట్లు తగ్గి 23,914.45 వద్ద ముగిసింది. నిఫ్టీ 24,000 స్థాయి కంటే దిగువన ఉన్నంతకాలం మార్కెట్‌లో బేరిష్ (అమ్మకాల ఒత్తిడి) ధోరణి కొనసాగే అవకాశం ఉందని నిపుణులు తెలిపారు. ప్రస్తుత పరిస్థితుల్లో ధరలు పెరిగినప్పుడు షేర్లను విక్రయించే 'సెల్ ఆన్ రైజ్' వ్యూహం అనుకూలంగా ఉండొచ్చని పేర్కొన్నారు. నిఫ్టీ మరింత పడితే 23,700-23,730 స్థాయికి చేరే అవకాశం ఉందని ఓ విశ్లేషకుడు అంచనా వేశారు. క్రూడాయిల్ ధరలు పెరగడం వల్ల ద్రవ్యోల్బణం మళ్లీ పెరిగే అవకాశం ఉందన్న ఆందోళన మార్కెట్‌పై ప్రభావం చూపింది. కంపెనీల ఉత్పత్తి వ్యయాలు పెరిగే అవకాశాలు కూడా ఇన్వెస్టర్లను అప్రమత్తంగా మార్చాయి. మరోవైపు బాండ్ ఈల్డ్స్ పెరగడంతో ఈక్విటీలతో పోలిస్తే బాండ్లపై ఆసక్తి పెరిగే అవకాశం ఉందని మార్కెట్ వర్గాలు భావిస్తున్నాయి. నిఫ్టీలో ఐషర్ మోటార్స్, విప్రో ఇండియా, బజాజ్ ఆటో షేర్లు ఎక్కువగా నష్టపోయిన వాటిలో నిలిచాయి. ఆటో రంగం అత్యధికంగా దెబ్బతింది. నిఫ్టీ ఆటో సూచీ 2 శాతానికి పైగా పడిపోయింది. నిఫ్టీ ఐటీ, నిఫ్టీ మీడియా సూచీలు కూడా బలహీనంగా ముగిశాయి. నిఫ్టీ మిడ్‌క్యాప్ సూచీ 0.53 శాతం, స్మాల్‌క్యాప్ సూచీ 0.33 శాతం నష్టపోయాయి. అయితే నిఫ్టీ ఆయిల్ అండ్ గ్యాస్ సూచీ మార్కెట్ ట్రెండ్‌కు భిన్నంగా మెరుగ్గా రాణించింది. అధిక చమురు ధరలు, పెరుగుతున్న బాండ్ ఈల్డ్స్ వల్ల ఆర్థిక వ్యవస్థపై పడే ప్రభావాన్ని ఇన్వెస్టర్లు అంచనా వేస్తున్నారని మార్కెట్ నిపుణులు తెలిపారు. దీంతో సమీప కాలంలో మార్కెట్‌లో అప్రమత్తమైన ధోరణి కొనసాగే అవకాశం ఉందని పేర్కొన్నారు.

## పాత, కొత్త డేటా సిరీస్‌లను పోల్చడం సరికాదు

**కేంద్ర వాణిజ్య, పరిశ్రమల శాఖ మంత్రి పీయూష్ గోయల్**

**న్యూఢిల్లీ:** భారతదేశం సాధించిన 7.8 శాతం జీడీపీ వృద్ధి రేటుపై వస్తున్న విమర్శలను కేంద్ర వాణిజ్య, పరిశ్రమల శాఖ మంత్రి పీయూష్ గోయల్ తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా ప్రతిపక్ష నేతలు, మాజీ ఉన్నతాధికారులను లక్ష్యం చేసుకుంటూ ఆయన ఘాటు వ్యాఖ్యలు చేశారు. గణాంకాల వాస్తవికతను ప్రశ్నించేవారికి సరైన ఉపాధి లేదని, అందుకే వారు టీవీ చర్చా వేదికలపై కూర్చుని కల్పిత వాదనలను తెరపైకి తెస్తున్నారని ఆయన ఎద్దేవా చేశారు. ఇటీవల 2026 ఏప్రిల్-జూన్ త్రైమాసికానికి సంబంధించి భారత జీడీపీ వృద్ధి రేటు 7.8 శాతంగా నమోదైనట్లు అధికారిక గణాంకాలు వెల్లడించాయి. అయితే, ఈ గణాంకాలపై ఆర్బీఐ మాజీ గవర్నర్ రఘురామ్ రాజన్, మాజీ ఆర్థిక కార్యదర్శి సుభాష్ చంద్ర గార్గ్ వంటి ప్రముఖులు అనుమానాలు వ్యక్తం చేశారు. వృద్ధి రేటుకు అనుగుణంగా ఉద్యోగ కల్పన, పెట్టుబడులు ఎందుకు పెరగడం లేదని రాజన్ ప్రశ్నించగా, ప్రభుత్వం పాత జీడీపీ అంచనాలను సవరించి తగ్గించడం వల్లే ప్రస్తుత వృద్ధి రేటు అధికంగా కనిపిస్తోందని గార్గ్ విశ్లేషించారు. ఈ విమర్శలపై ఢిల్లీలో జరిగిన ఆటోమోటివ్ కాంపోనెంట్ మాన్యుఫ్యాక్చరర్స్ అసోసియేషన్ వార్షిక సదస్సులో పీయూష్ గోయల్ స్పందించారు. విమర్శకులు పాత గణాంకాల సిరీస్‌ను ప్రస్తుత డేటాతో పోలుస్తూ ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని ఆయన ఆరోపించారు. "యాపిల్స్‌ను యాపిల్స్‌తోనే పోల్చాలన్న కనీస పరిజ్ఞానం కూడా వారికి లోపించింది" అని ఆయన చురకలంటించారు. తమ పదవీకాలాన్ని పూర్తి చేయలేకపోయిన వారే ఇప్పుడు విమర్శలకు దిగుతున్నారంటూ పరోక్షంగా కొందరు మాజీ అధికారులపై విమర్శలు గుప్పించారు. ప్రభుత్వం గణాంకాలను సృష్టించదని, వాస్తవాలను ఎప్పటికీ దాచలేమని ఆయన ఈ సందర్భంగా స్పష్టం చేశారు. ప్రతికూల మనస్తత్వం ఉన్నవారు నిజాలను వక్రీకరిస్తూ ప్రజలలో నిరాశను నింపుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.

# ఫిట్‌నెస్ విషయంలో నో కాంప్రమైజ్

## ఆటగాళ్ల ఎంపికలో బీసీసీఐ కొత్త పాలసీ!

భారత క్రికెట్ నియంత్రణ మండలి (బీసీసీఐ) ఆటగాళ్ల ఎంపిక విషయంలో, ముఖ్యంగా వారి ఫిట్‌నెస్‌కు సంబంధించి అత్యంత కఠినమైన వైఖరిని అవలంబించడం ప్రారంభించింది. గాయపడిన ఆటగాళ్ల నిర్వహణపై ఇటీవలి కాలంలో తీవ్ర విమర్శలు ఎదుర్కొన్న నేపథ్యంలో భవిష్యత్తులో అలాంటి పొరపాట్లకు తావివ్వకుండా పటిష్ఠమైన చర్యలు చేపట్టింది. ఇకపై ఒక ఆటగాడిని జట్టులోకి ఎంపిక చేయాలంటే, అతని ఫిట్‌నెస్‌పై 100 శాతం కాదు, ఏకంగా 200 శాతం నమ్మకం ఉంటేనే తుది నిర్ణయం తీసుకోవాలని పాలసీని మార్చింది. ఇటీవల ఆఫ్ఘనిస్థాన్‌తో జరగనున్న 3 మ్యాచ్‌ల టీ20 సిరీస్ కోసం ప్రకటించిన జట్టులో ఈ కొత్త విధానం స్పష్టంగా కనిపించింది. ఈ జట్టులో జస్ప్రీత్ బుమ్రా, నితీశ్ కుమార్ రెడ్డి, వాషింగ్టన్ సుందర్, హర్షిత్ రాణా వంటి ఆటగాళ్ల పేర్ల పక్కన ఒక ఆస్టరిస్క్ (లి) గుర్తును చేర్చారు. దీని అర్థం, వారి ఎంపిక వారి ఫిట్‌నెస్‌పై ఆధారపడి ఉంటుందని బీసీసీఐ స్పష్టం చేసింది. గత కొద్ది నెలలుగా గాయాలతో సతమతమవుతున్న ఆటగాళ్లను పూర్తి ఫిట్‌నెస్ సాధించకుండానే జాతీయ జట్టులోకి ఎంపిక చేయడం, వారు ఒకటి రెండు మ్యాచ్‌లు ఆడి మళ్లీ గాయపడటంతో బీసీసీఐ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ (సీఓఈ) పనితీరుపై విమర్శలు వెల్లువెత్తాయి. ఈ నేపథ్యంలోనే బోర్డు ఈ కొత్త నిర్ణయం తీసుకుంది.




**క్రిక్‌బజ్ కథనం ప్రకారం..**

"ఒక ఆటగాడి లభ్యతపై 100 శాతం కాదు, 200 శాతం విశ్వాసం వచ్చాకే అతడిని విడుదల చేయాలని యాజమాన్యం భావిస్తోంది" అని ఈ విధానం గురించి తెలిసిన ఒక అధికారి పేర్కొన్నారు.

ఈ కొత్త విధానంపై సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ హెడ్ వీవీఎస్ లక్ష్మణ్ స్పందిస్తూ.. ఎంపిక వ్యవహారాల్లో పూర్తి పారదర్శకత తీసుకురావడమే తమ లక్ష్యమని వివరించాడు. "జాతీయ సిరీస్‌లలో పాల్గొనడానికి తాము ఇంకా సిద్ధంగా లేమని ఆటగాళ్లు అర్థం చేసుకుంటారు. ఈ కమ్యూనికేషన్ ఆటగాళ్లకు, జట్టుకు మధ్య సజావుగా సాగుతోంది. ఫిట్‌నెస్ రిపోర్టులు, ఎంపిక ప్రక్రియలో బీసీసీఐ పారదర్శకతను పాటిస్తోంది. ఒకవేళ ఆటగాళ్లు ఫిట్‌నెస్ టెస్టులో విఫలమైతే, వారి స్థానంలో ఎవరిని తీసుకోవాలనే దానిపై సెలక్టర్లకు స్పష్టత ఉంటుంది. ఇది చాలా ప్రాథమికమైన విషయం" అని లక్ష్మణ్ తెలిపాడు. ఆటగాళ్ల పేర్ల పక్కన ఆస్టరిస్క్ గుర్తు ఎందుకు చేర్చారో బీసీసీఐ కార్యదర్శి దేవాజిత్ సైకియా కూడా వివరించారు. సాధారణంగా అంతర్జాతీయ సిరీస్‌లకు 3-4 వారాల ముందే జట్లను ఎంపిక చేస్తామని, ఎంపిక తేదీ నాటికి ఒక ఆటగాడు ఫిట్‌గా లేకపోయినా, సిరీస్ ప్రారంభమయ్యే నాటికి కోలుకునే అవకాశం ఉంటుందని అన్నారు. "ఆ సమయంలో అతను పూర్తి ఫిట్‌నెస్ సాధిస్తే, జట్టులోకి తీసుకుంటాం. అందుకే వారిని పూర్తిగా తిరస్కరించకుండా, ఫిట్‌నెస్‌కు లోబడి ఎంపిక చేస్తున్నాం" అని సైకియా పేర్కొన్నారు. ఆఫ్ఘనిస్థాన్ సిరీస్ విషయానికొస్తే, బుమ్రా, నితీశ్ కుమార్ రెడ్డి సెప్టెంబర్ 13న ఢిల్లీలో జరిగే తొలి మ్యాచ్ నాటికి పూర్తి ఫిట్‌నెస్‌తో అందుబాటులోకి వస్తారని అంచనా. అయితే, హర్షిత్ రాణా, వాషింగ్టన్ సుందర్‌ల విషయంలో ఇంకా స్పష్టత రాలేదని, సీఓఈ ఎలాంటి రిస్క్ తీసుకునేందుకు సిద్ధంగా లేదని సంబంధిత వర్గాలు తెలిపాయి. ఈ కొత్త పాలసీతో ఆటగాళ్ల దీర్ఘకాలిక కెరీర్‌కు మేలు చేయడంతో పాటు జట్టు స్థిరత్వాన్ని కాపాడాలని బీసీసీఐ భావిస్తోంది.

# రోహిత్ అనుభవం, కోహ్లీ దూకుడు..

## 2027 ప్రపంచకప్‌లో భారత జట్టుకు అవే బలం: జాంటీ రోడ్స్




భారత క్రికెట్ జట్టులో సీనియర్ ఆటగాళ్లు రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీల ప్రాముఖ్యతను దక్షిణాఫ్రికా మాజీ క్రికెట్ దిగ్గజం జాంటీ రోడ్స్ నొక్కిచెప్పాడు. 2027 వన్డే ప్రపంచకప్‌ను దృష్టిలో ఉంచుకుని జట్టును సిద్ధం చేస్తున్న తరుణంలో రోహిత్ శర్మ అపారమైన అనుభవం టీమిండియాకు ఒక భారీ ఆస్తి అని అభిప్రాయపడ్డాడు. అదే సమయంలో విరాట్ కోహ్లీలోని గెలుపు తపన, దూకుడును ఒకప్పటి ఆస్ట్రేలియా జట్టుతో పోల్చి ప్రశంసలు కురిపించాడు. జియోస్టార్‌తో మాట్లాడుతూ జాంటీ రోడ్స్ పలు ఆసక్తికర విషయాలు పంచుకున్నాడు. "2027 ప్రపంచకప్ కోసం భారత జట్టు ప్రణాళికలు రచిస్తున్నప్పుడు, రోహిత్ శర్మ లాంటి అనుభవజ్ఞుడైన ఆటగాడు జట్టులో ఉండటం అమూల్యమైనది. మనం తరచుగా ఆటగాళ్ల ప్రతిభ, వారి ప్రదర్శనల గురించే చర్చిస్తాం. కానీ, ప్రపంచకప్ లాంటి అత్యంత ఒత్తిడితో కూడిన టోర్నీల్లో మానసిక బలం అనేది చాలా కీలకం. ఈ విషయాన్ని సెలక్షన్‌లో అంతగా పట్టించుకోం" అని రోడ్స్ పేర్కొన్నాడు. తాను నాలుగు ప్రపంచకప్‌లు ఆడినా రెండు సెమీఫైనల్స్ దాటలేకపోయానని, ఆ టోర్నీల్లో ఒత్తిడి ఏ స్థాయిలో ఉంటుందో తనకు బాగా తెలుసని గుర్తు చేశాడు. ఇలాంటి పరిస్థితుల్లో రోహిత్ లాంటి ఆటగాడి అనుభవం జట్టుకు ఎంతో మేలు చేస్తుందని వివరించాడు. ఇప్పటివరకు 288 వన్డేల్లో 34 సెంచరీలు, 62 అర్ధ సెంచరీలతో దాదాపు 12 వేల పరుగులు చేసిన రోహిత్, 2019 ప్రపంచకప్‌లో టాప్ స్కోరర్‌గా నిలిచాడు. రోహిత్ గురించి మాట్లాడుతూనే, జాంటీ రోడ్స్ విరాట్ కోహ్లీపై కూడా ప్రశంసల వర్షం కురిపించాడు. కోహ్లీలోని గెలుపు కసిని, దూకుడును ఒకప్పటి ఆస్ట్రేలియా జట్టుతో పోల్చాడు. "ఒకప్పుడు ప్రపంచకప్‌లను ఆస్ట్రేలియా ఎలా శాసించిందో మనం చూశాం. గెలవాలనే వారి తపన, దూకుడు అమోఘం. సరిగ్గా అలాంటి గెలుపు ఆకలి విరాట్ కోహ్లీలో కనిపిస్తుంది. జట్టును గెలిపించాలనే సంకల్పం అతనిలో బలంగా ఉంటుంది" అని రోడ్స్ అన్నాడు. ప్రపంచంలోనే బెస్ట్ ఛేజర్‌గా, టీమిండియాకు అల్టిమేట్ ఫినిషర్‌గా కోహ్లీ నిలిచాడని కొనియాడాడు. "ఛేజింగ్‌లో కోహ్లీ స్థిరంగా రాణించడం, జట్టును విజయతీరాలకు చేర్చాలనే అతని పట్టుదలను తెలియ జేస్తుంది. అతను పోటీని, పోరాటాన్ని ఇష్టపడతాడు. కెప్టెన్‌గా ఉన్నా లేకపోయినా, భారత్ గెలవాలనే అతని డ్రైవ్ మాత్రం మారదు" అని జాంటీ రోడ్స్ స్పష్టం చేశాడు. 314 వన్డేల్లో 54 సెంచరీలతో దాదాపు 15 వేల పరుగులు చేసిన కోహ్లీ గణాంకాలే అతని సత్తాను తెలియజేస్తాయని అన్నాడు.

# దులీప్ ట్రోఫీ ఫైనల్లో సౌత్ జోన్..

## కెప్టెన్ ఇన్నింగ్స్‌తో గెలిపించిన తిలక్ వర్మ



దులీప్ ట్రోఫీ 2026/27 సీజన్‌లో సౌత్ జోన్ ఫైనల్‌కు దూసుకెళ్లింది. నార్త్ జోన్‌తో జరిగిన సెమీ ఫైనల్లో కెప్టెన్ తిలక్ వర్మ అద్భుతమైన కెప్టెన్ ఇన్నింగ్స్‌తో జట్టును ముందుండి నడిపించాడు. ఏడు వికెట్ల తేడాతో సునాయాస విజయాన్ని అందించి, టైటిల్ పోరుకు అర్హత సాధించేలా చేశాడు. సెప్టెంబర్ 6 నుంచి చెన్నైలోని ఎంఏ చిదంబరం స్టేడియంలో జరిగే ఫైనల్లో ఇషాన్ కిషన్ నేతృత్వంలోని ఈస్ట్ జోన్‌తో సౌత్ జోన్ తలపడనుంది. మ్యాచ్ చివరి రోజు 181 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన సౌత్ జోన్‌కు కెప్టెన్ తిలక్ వర్మ (79 బంతుల్లో 51 నాటౌట్) అండగా నిలిచాడు. మొదటి ఇన్నింగ్స్‌లో కీలకమైన సెంచరీ (116 నాటౌట్)తో జట్టును ఆదుకున్న తిలక్, రెండో ఇన్నింగ్స్‌లోనూ అదే బాధ్యతాయుతమైన ఆటతీరును ప్రదర్శించాడు. రవిచంద్రన్ స్మరణ్ (32 నాటౌట్)తో కలిసి నాలుగో వికెట్‌కు అబేధ్యంగా 80 పరుగులు జోడించి జట్టు విజయాన్ని ఖాయం చేశాడు. అంతకుముందు నాలుగో రోజు ఆట ప్రారంభించిన నార్త్ జోన్ భారీ లక్ష్యాన్ని నిర్దేశించాలని భావించింది. అయితే, సౌత్ జోన్ పేసర్ ఎండీ నిధీశ్ వారి ప్రణాళికలను దెబ్బతీశాడు. వరుస విరామాల్లో వికెట్లు తీసి నార్త్ జోన్ పతనాన్ని శాసించాడు. చివరి మూడు వికెట్లను పడగొట్టి, ఇన్నింగ్స్‌లో మొత్తం 5 వికెట్లు (5/56) సాధించాడు. ఫస్ట్-క్లాస్ క్రికెట్‌లో అతనికి ఇది 10వ ఐదు వికెట్ల ప్రదర్శన. దీంతో నార్త్ జోన్ రెండో ఇన్నింగ్స్‌లో 297 పరుగులకు ఆలౌట్ అయింది. లక్ష్య ఛేదనలో సౌత్ జోన్‌కు ఓపెనర్ రికీ భుయ్ (42) దూకుడైన ఆరంభాన్ని ఇచ్చాడు. అయితే, లంచ్ విరామానికి ముందు, ఆ తర్వాత నార్త్ జోన్ స్పిన్నర్ అబిద్ ముస్తాక్ విజృంభించడంతో మ్యాచ్ కాస్త ఉత్కంఠగా మారింది. రికీ భుయ్‌ను గుర్నూర్ బ్రార్ ఔట్ చేయగా, షేక్ రషీద్, నారాయణ్ జగదీశన్ (43) వికెట్లను ముస్తాక్ పడగొట్టాడు. దీంతో సౌత్ జోన్ 102 పరుగులకే 3 వికెట్లు కోల్పోయి ఒకింత కష్టాల్లో పడింది. ఈ క్లిష్ట సమయంలో క్రీజులోకి వచ్చిన కెప్టెన్ తిలక్ వర్మ, గత రంజీ సీజన్ టాప్ స్కోరర్ అయిన స్మరణ్ తో కలిసి ఇన్నింగ్స్‌ను చక్కదిద్దాడు. పిచ్ బ్యాటింగ్‌కు అనుకూలిస్తుండటంతో స్పిన్ బౌలింగ్‌ను సమర్థంగా ఎదుర్కొంటూ, అవసరమైనప్పుడు వేగం పెంచుతూ జట్టును విజయ తీరాలకు చేర్చాడు. గతేడాది ఫైనల్లో ఓటమిపాలైన సౌత్ జోన్, ఈసారి బలమైన ఆత్మవిశ్వాసంతో టైటిల్ పోరుకు సిద్ధమవుతోంది. మరో సెమీస్‌లో డిఫెండింగ్ ఛాంపియన్ సెంట్రల్ జోన్‌ను ఓడించి ఈస్ట్ జోన్ ఫైనల్‌కు చేరుకుంది. విశేషమేమిటంటే.. 1970/71 సీజన్ తర్వాత దులీప్ ట్రోఫీ ఫైనల్లో సౌత్ జోన్, ఈస్ట్ జోన్ తలపడటం ఇదే తొలిసారి.

**సంక్షిప్త స్కోర్లు:**

నార్త్ జోన్: 195 & 297 (సనత్ సంగ్వాన్ 76, ఆయుష్ దొసేజా 52; ఎండీ నిధీశ్ 5/56)

సౌత్ జోన్: 312 & 182/3 (తిలక్ వర్మ 51 నాటౌట్, నారాయణ్ జగదీశన్ 43; 2/55)

# పాక్ క్రికెట్‌లో కలకలం

## ఇమామ్ గాయంపై విచారణకు పీసీబీ ఆదేశం




ఇంగ్లండ్‌తో జరిగిన రెండో టెస్టులో పాకిస్థాన్ బ్యాటర్ ఇమామ్ ఉల్ హక్ గాయం వ్యవహారం ఇప్పుడు తీవ్ర వివాదంగా మారింది. మ్యాచ్ మధ్యలో కాలి కండరాలు పట్టేయడంతో అతను రెండు ఇన్నింగ్స్‌లలోనూ బ్యాటింగ్‌కు రాలేదు. ఈ ఘటనపై పాకిస్థాన్ క్రికెట్ బోర్డు (పీసీబీ) విచారణకు ఆదేశించడంతో పాక్ క్రికెట్‌లో కలకలం రేగింది. లార్డ్స్‌లో జరిగిన ఈ మ్యాచ్‌లో పాకిస్థాన్ 194 పరుగుల తేడాతో ఓటమి పాలైంది. ఈ ఓటమి తర్వాత పాక్ సెలక్షన్ కమిటీ సభ్యుడు ఆకిబ్ జావేద్ ఈ విషయంపై స్పందించాడు. "కేవలం కండరాలు పట్టేసిన గాయంతో ఒక ఆటగాడు రెండు ఇన్నింగ్స్‌లలో ఎలా బ్యాటింగ్‌కు రాలేకుండా ఉంటాడు? ఈ విషయంపై కచ్చితంగా విచారణ జరుగుతుంది" అని ఓ స్థానిక టీవీ ఛానెల్‌తో అన్నాడు. "గతంలో ఆటగాళ్లు ఫ్రాక్చర్లతో కూడా జట్టు కోసం మైదానంలోకి వచ్చారు. ఇది చాలా తీవ్రమైన విషయం, విచారణ తర్వాత తగిన చర్యలు తీసుకుంటాం" అని స్పష్టం చేశాడు.


మరోవైపు, పీసీబీ విచారణను ఎదుర్కోవడానికి ఇమామ్ న్యాయవాది సహాయం తీసుకునే అవకాశం ఉందని పీటీఐ వార్తా సంస్థ తన కథనంలో పేర్కొంది. ఈ పరిణామంతో ఇమామ్ తీవ్ర ఇబ్బందుల్లో పడినట్లు తెలుస్తోంది. సిరీస్‌లో వరుస ఓటముల నేపథ్యంలో పీసీబీ కఠిన నిర్ణయాలు తీసుకుంది. ఇమామ్‌తో పాటు మరో ఆరుగురు ఆటగాళ్లను, హెడ్ కోచ్ సర్ఫరాజ్ అహ్మద్, బౌలింగ్ కోచ్ ఉమర్ గుల్‌ను వెంటనే ఇంగ్లండ్ నుంచి వెనక్కి పిలిపించింది. సెప్టెంబర్ 9న బర్మింగ్‌హామ్‌లో ప్రారంభం కానున్న ఆఖరి టెస్టుకు వైట్-బాల్ హెడ్ కోచ్ మైక్ హెస్సన్, బౌలింగ్ కోచ్ యాష్లే నోఫ్కే తాత్కాలికంగా బాధ్యతలు చేపట్టనున్నారు. ఈ మ్యాచ్ కోసం పాక్ సెలక్టర్లు ఐదుగురు అన్‌క్యాప్డ్ ఆటగాళ్లతో కూడిన యువ జట్టును ఎంపిక చేశారు. ఈ మొత్తం వ్యవహారం పాకిస్థాన్ క్రికెట్‌లో ప్రక్షాళనకు దారితీసింది.



# రజనీ అభిమానులకు పండగ

## అక్టోబర్ 15న జైలర్-2 విడుదల

సూర్ స్టార్ రజనీకాంత్ అభిమానులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న మోస్ట్ అవైటెడ్ పాన్ ఇండియా చిత్రం 'జైలర్ 2'. నెల్సన్ దిలీప్‌కుమార్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ సినిమాపై ఇప్పటికే భారీ అంచనాలు నెలకొన్నాయి. ముఖ్యంగా 'జైలర్' సాధించిన ఘన విజయం తర్వాత సీక్వెల్‌పై అంచనాలు మరింత పెరిగాయి. అయితే గత కొద్ది రోజులుగా సినిమా విడుదలపై సోషల్ మీడియాలో పలు రకాల వార్తలు చక్కర్లు కొడుతున్నాయి. 'జైలర్ 2'కు సంబంధించి ఇటీవల చిత్రబృందం నుంచి పెద్దగా ప్రమోషనల్ అప్‌డేట్స్ రావడం లేదు. దీంతో సినిమా అనుకున్న తేదీకి విడుదల కాకపోవచ్చనే ప్రచారం సోషల్ మీడియాలో జోరుగా సాగింది. రిలీజ్ డేట్ మారే అవకాశం ఉందంటూ అభిమానుల్లో కూడా కొంత గందరగోళం నెలకొంది. ఈ నేపథ్యంలో మేకర్స్ తాజాగా కీలక అప్‌డేట్ ఇచ్చి ఈ ప్రచారానికి చెక్ పెట్టారు. ముందుగా ప్రకటించిన తేదీ ప్రకారమే సినిమా ప్రేక్షకుల ముందుకు రానుందని స్పష్టం చేశారు. 2026 అక్టోబర్ 15న 'జైలర్ 2' ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల కానుందని చిత్రబృందం మరోసారి స్పష్టం చేసింది. ఈ విషయాన్ని తెలియజేస్తూ కొత్త రిలీజ్ డేట్ పోస్టర్‌ను విడుదల చేశారు. దీంతో సినిమా వాయిదా పడుతుందనే వార్తలకు తెరపడినట్లైంది. రిలీజ్ డేట్‌పై క్లారిటీ రావడంతో రజనీకాంత్ అభిమానుల్లో సందడి మొదలైంది. దసరా సీజన్‌కు దగ్గరగా ఈ సినిమా థియేటర్లలోకి వస్తుండటంతో బాక్సాఫీస్ వద్ద భారీ ఓపెనింగ్‌పై ట్రేడ్ వర్గాల్లోనూ అంచనా మొదలైంది. ఇప్పటికే 'జైలర్ 2' నుంచి విడుదలైన 'అలా బొలేలో' పాటకు మంచి స్పందన వచ్చింది. రజనీకాంత్ మాస్ ఇమేజ్‌కు తగ్గట్టుగా పాటను రూపొందించడంతో అభిమానుల్లో ఉత్సాహం పెరిగింది. ఇక రిలీజ్ డేట్‌ను అధికారికంగా మరోసారి ప్రకటించిన నేపథ్యంలో ఇకపై ప్రమోషన్లను వేగవంతం చేసేందుకు మేకర్స్ సిద్ధమవుతున్నట్లు తెలుస్తోంది. త్వరలోనే మరిన్ని పాటలు, టీజర్, ట్రైలర్ వంటి అప్‌డేట్స్‌తో సినిమాపై హైప్‌ను మరింత పెంచే అవకాశం ఉంది. 'జైలర్ 2'లో రజనీకాంత్‌తో పాటు భారీ తారాగణం భాగమవుతోంది. కన్నడ సూపర్‌స్టార్ శివరాజ్‌కుమార్, మలయాళ సూపర్‌స్టార్ మోహన్‌లాల్, విలక్షణ నటుడు ఎస్.జే. సూర్య, బాలీవుడ్ స్టార్ హృతిక్ రోషన్, సీనియర్ నటి రమ్యకృష్ణ తదితరులు కీలక పాత్రల్లో కనిపించనున్నారు. ముఖ్యంగా ఇతర ఇండస్ట్రీలకు చెందిన ప్రముఖ స్టార్లు ఈ ప్రాజెక్టులో భాగం కావడంతో 'జైలర్ 2'పై పాన్ ఇండియా స్థాయిలో ఆసక్తి మరింత పెరిగింది.



# సంకల్ప సాధకుడు పవన్

## తమ్ముడికి అన్న చిరు బర్త్‌డే విషెస్

ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి, జనసేన అధినేత పవర్ స్టార్ పవన్ కల్యాణ్ జన్మదినం సందర్భంగా మెగాస్టార్ చిరంజీవి ఆయనకు సోషల్ మీడియా వేదికగా జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. పవన్ కల్యాణ్‌ను 'సంకల్ప సాధకుడు' అంటూ సంబోధిస్తూ చిరంజీవి రాసిన భావోద్వేగ లేఖ నెట్టింట ప్రస్తుతం వైరల్‌గా మారింది. తమ్ముడు పవన్‌లో చిన్నప్పటి నుంచే నిబద్ధత, ప్రజలకు మంచి చేయాలనే తపన తాను చూస్తున్నానని చిరంజీవి పేర్కొన్నారు. కుటుంబంపై ఎంత ప్రేమ చూపిస్తారో, తనను నమ్మిన ప్రజల పట్ల కూడా పవన్ అంతే వాత్సల్యం చూపుతారని కొనియాడారు. ఏపీ డిప్యూటీ సీఎంగా బాధ్యతలు చేపట్టిన తర్వాత గ్రామాల అభివృద్ధి, గిరిజన ప్రాంతాల అభ్యున్నతి, పర్యావరణ పరిరక్షణ కోసం పవన్ అంకితభావంతో పనిచేస్తున్న తీరు తనలో ఎంతో గర్వాన్ని కలిగిస్తోందని చిరు తెలిపారు. పిఠాపురం ప్రజలకు ఒక ప్రజాప్రతినిధిలా కాకుండా కుటుంబ సభ్యుడిగా అండగా నిలుస్తున్నారని ప్రశంసించారు. పవన్ కల్యాణ్ ఆయురారోగ్యాలతో వర్ధిల్లుతూ, ప్రజలందరూ మెచ్చే నాయకుడిగా తన లక్ష్యాలను సాధించాలని శ్రీ ఆంజనేయ స్వామిని ప్రార్థిస్తున్నట్లు పేర్కొంటూ 'ఇట్లు మీ అన్నయ్య చిరంజీవి' అంటూ ఆప్యాయంగా బర్త్‌డే విషెస్ అందజేశారు.



# పరికిణీలో ఆకట్టుకుంటున్న కయాదూ లోహర్!

ఇటీవల కాలంలో హీరోయిన్లు ఒకవైపు గ్లామర్ తో ప్రేక్షకులను ఆకట్టుకుంటూ.. సోషల్ మీడియాలో ఫాలోవర్స్ ను పెంచుకుంటూనే.. మరొకవైపు తమ సినిమా ప్రమోషన్స్ కూడా ఇదే ఇన్‌స్టాగ్రామ్ ద్వారా చేస్తున్న విషయం తెలిసిందే. ఒకవైపు ఇంటర్వ్యూలో పాల్గొంటూ.. మరొకవైపు ఇలా గ్లామర్ తో కూడా ప్రమోషన్స్ చేస్తూ సినిమాపై అంచనాలు పెంచేస్తున్నారు.. అలాంటి వారిలో కయాదు లోహర్ కూడా ఒకరు.

అందులో భాగంగానే ఇన్‌స్టాగ్రామ్ వేదికగా గత కొన్ని రోజులుగా వరుస గ్లామర్ ఫోటోలు షేర్ చేస్తూ ప్రేక్షకులను ఆకట్టుకుంటున్న ఈమె.. నేడు సాంప్రదాయంగా లంగా వోణీలో కనిపించి అభిమానులను ఆకట్టుకుంది. గోల్డెన్ కలర్ తో డిజైన్ చేసిన ఈ లంగా వోణీలో అమ్మడి అందం రెట్టింపు అవుతోందని చెప్పవచ్చు. జడ దువ్వుకొని కింద రిబ్బన్ కట్టుకొని చాలా అందంగా కనిపించింది కయాదు లోహర్. పాలమీగడ లాంటి మేని ఛాయతో మైమరిపింప చేసింది. ముఖ్యంగా ఒకవైపు ఈమె నటిస్తున్న ది ప్యారడైజ్ సినిమా ప్రమోషన్స్ లో భాగంగా ఇలా అందంగా తయారయింది అంటూ నెటిజన్లు కామెంట్లు చేస్తున్నారు.

# కృష్ణదేవరాయలుగా కిచ్చా సుదీప్

కన్నడ స్టార్ హీరో కిచ్చా సుదీప్ పుట్టినరోజు సందర్భంగా మేకర్స్ అదిరిపోయే అప్‌డేట్ ఇచ్చారు. ఆయన నటిస్తున్న తాజా చారిత్రాత్మక చిత్రం 'దేవరాయ'టైటిల్ పోస్టర్‌తో పాటు ఫస్ట్ లుక్‌ను విడుదల చేశారు. ఈ చిత్రంలో సుదీప్ ప్రసిద్ధ చక్రవర్తి శ్రీకృష్ణదేవరాయల పాత్రలో కనిపించనున్నారు. 'కన్నడ రాజ్య రామ రమణ.. మూడు రాయరా గండ.. ఆంధ్ర భోజ.. శ్రీకృష్ణదేవరాయ' అనే పవర్‌ఫుల్ బిరుదులతో ఈ సినిమాను అనౌన్స్ చేశారు. ఈ చిత్రంలో సుదీప్ కిచ్చా 'దేవరాయ'గా వెండితెరపై అలరించనున్నారు. ఈ పాన్-ఇండియా మూవీని అత్యంత భారీ బ్జడెట్‌తో తెరకెక్కిస్తుండగా, సినిమాను 2027 డిసెంబర్‌లో థియేటర్లలో విడుదల చేయనున్నట్లు చిత్ర బృందం అధికారికంగా ప్రకటించింది. సుదీప్ పుట్టినరోజు కానుకగా విడుదలైన ఈ ఫస్ట్ లుక్ పోస్టర్ ప్రస్తుతం సోషల్ మీడియాలో విపరీతంగా ట్రెండ్ అవుతోంది. ఈ సినిమాను పీపుల్స్ మీడియా ఫ్యాక్టరీ బ్యానర్‌పై టీజీ విశ్వప్రసాద్ నిర్మిస్తున్నాడు.




PRINTED, PUBLISHED & OWNED By Rolla Raghunath Reddy, PRINTED at Teja Cards & Stationery (Printing & Stationery Supplyers) #78-1-26, Thunnuguntla Vari Street Lalapeta, Guntur - 522001.
EDITOR : Rolla Raghunath Reddy, #4-6-13, Library Road, Koritipadu 1st Lane, Near RCM School, Chandramoulinagar Guntur - 522007. Andhra Pradesh. E-mail: bharathprathinidhi@gmail.com Phone No: 8121214342